నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 20, జనవరి 2026 16 పేజీలు






2లో...

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, జనవరి 19, ప్రభాతవార్త:
ఈ సంవత్సరం జనవరి, 26 న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే.. ప్రభుత్వ లక్ష్యం





2లో..

నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి 19 : కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర రోడ్లు. భవనాలు. సినిమాటోగ్రఫీ శాఖల .మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళా స్వయం సహా యక సంఘాల సభ్యులకు 11.38 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు చెక్కులను అందజేశారు. అంతేకాక ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

**రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటివరకు 265 కోట్ల మంది ఉచిత బస్సులో ప్రయాణం చేసినట్లు చెప్పారు. సమాజంలో పేద వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, సన్న బియ్యం ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. నల్గొండ సమీపంలోని ఎస్ఎల్బీసీ వద్ద 5 కోట్ల రూపాయలతో రెండు ఎకరాల విస్తీర్ణంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్




2లో..

# పోటీకి మార్గదర్శకాలు.. జారీ

- డిపాజిట్ నిర్ణయించిన ఎన్నికల సంఘం
- పోటీకి 21 ఏళ్లు నిండాలి
- ఎన్నికల వ్యయపరిమితి ఖరారు చేస్తూ మార్గదర్శకాలు
- ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ
- ఏర్పాట్లలో నిమగ్నమైన యంత్రాంగం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించడంతోపాటు రిజర్వేషన్లు కూడా ఖరారు అయ్యాయి. ఈ క్రమంలో ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల అర్హతలు, వ్యయపరిమితి, పోటీ చేసేందుకు ఎంత వయసు ఉండాలి, నామినేషన్ పత్రాలు దాఖలు చేసేటప్పుడు ఎంత మొత్తంలో డిపాజిట్ చెల్లించాలి తదితర అంశాలకు సంబంధించి మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ఒకటి రెండు రోజుల్లో షెడ్యూల్ ప్రకటించడం ఖాయమని తెలుస్తుంది. ప్రభుత్వం కూడా ఎన్నికల నిర్వహణకు సిద్ధమైంది. మేడారంలో జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో కూడా మున్సిపల్




2లో..

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

**యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు**

భూదాన్ పోచంపల్లి, జనవరి19, ప్రభాతవార్త
మండల పరిధిలోని జలాల్ పూర్ లోని స్వామి రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకి గ్రామ పంచాయతీ పాలన, విధులు,అభివృద్ధి కి సంబందించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ కిషోర్ రెడ్డి, డైరెక్టర్ విహారి, జడ్పీ సి ఈ ఓ శోభా రాణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, యమ్. ఆర్. ఓ శ్రీనివాస్ రెడ్డి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ గ్రామాలలో అన్ని రకాలుగా అభివృద్ధి జరగాలి అంటే సర్పంచ్ లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.సర్పంచ్ లు బాగా పని చేస్తేనే

## కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేశామని, రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలతో పెట్రోల్ వంపు ఏర్పాటు చేస్తుండగా, ప్రభుత్వమే స్థలం ,రుణాలు మంజూరు చేసి రైస్ మిల్లులు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. వచ్చే సంవత్సరంలోపు ఇల్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇన్నలు ఇస్తామని, ఇంకా ఎవరైనా స్థలం కలిగి ఉంటే తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. పిల్లలను బాగా చదివించుకోవాలని, చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని, ఎవరైనా ఆర్థిక స్తోమత లేక పెద్ద పెద్ద చదువులు చదివించలేకపోతే తనను సంప్రదిస్తే సహకారం అందిస్తానని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బొట్టుగూడా పాఠశాలను 13 కోట్ల రూపాయలతో ప్రైవేట్ పాఠశాలలకు మించి అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నామని, త్వరలోనే ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఐటిపాములలో 50 లక్షల రూపాయలు వెచ్చించి 50 మంది మహిళలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయించామని, దాని ద్వారా వారు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేసే వరకు వారి వెంటే ఉంటామని మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు తోపాటు ,వారి అభ్యున్నతికి కుటుంబాల తోడ్పాటుకు అనేక కార్యక్రమాల అమలు చేస్తున్నదని తెలిపారు. ఆర్థికంగా వారు నిలదొక్కునేందుకు వడ్డీ లేని రుణాలను ఇస్తున్నదని, ఇది మంచి అవకాశం అని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2023 2024 25 ఆర్థిక సంవత్సరంలో 2872 స్వయం సహాయక సంఘాల మహిళలకు 11.38 కోట్ల రూపాయలు చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నల్గొండ పట్టణంలో సుమారు 5 కోట్ల రూపాయలను స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నాలుగు మున్సిపాలిటీలలో ఇందిరమ్మ చీరల పంపిణీ సైతం చేపట్టడం జరిగిందని,సోమ, మంగళవారం వరకు వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలకు లక్ష్యాన్ని మించి 165 శాతం బ్యాంక్ రుణాలు అందించడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఇందిరా మహిళా చీరల పంపిణీలో భాగంగా నల్గొండ పట్టణంలో 20 వేల చీరలు పంపిణీ చేయనున్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి మాట్లాడారు. కాగా పట్టణ స్థాయి స్లం ఫెడరేషన్ అధ్యక్షురాలు జయమ్మ, లావణ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ. శేఖర్ రెడ్డి ,మెప్మా పీడీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీకి మార్గదర్శకాలు జారీ

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో షెడ్యూల్ విడుదల చేయడం ఖాయం. అందుకే ఎన్నికల సంఘం కూడా రిజర్వేషన్లు ప్రకటించడంతోపాటు పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి 21 ఏళ్లు నిండి ఉండాలి. భారతీయ పౌరుడై ఉండాలి. మున్సిపాలిటీ పరిధిలోని ఏదో ఒక వార్డులో ఓటర్ గా నమోదు కావాలి. పోటీ చేసే అభ్యర్థి మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్టర్ గా ఉండకూడదు. ప్రభుత్వ ఉద్యోగము చేయకూడదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల నుండి తొలగిస్తే పోటీకి అనర్హులు. గతంలో పోటీ చేసి ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించకుండా ఉండి ఎన్నికల సంఘం అనర్హులుగా ప్రకటించిన వారు ఐపి పెట్టినవారు కూడా పోటీ చేసేందుకు అర్హత లేదు. మున్సిపాలిటీల్లో పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1250, ఇతరులు రూ.2,500 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థికి సంబంధిత పార్టీ నుంచి బీఫామ్ కలిగి ఉండాలి. నామినేషన్ల ఉపసంవరణ చివరి తేదీ మధ్యాహ్నం మూడు గంటల లోపు రిటర్నింగ్ అధికారికి బి ఫామ్ అందజేయాల్సి ఉంటుంది. పార్టీ అభ్యర్థిని స్థానిక వార్డు, డివిజన్లోని ఒక ఓటరు ప్రతిపాదించాల్సి ఉంటుంది. ఒక అభ్యర్థికి ప్రతిపాదించిన వ్యక్తి మరో అభ్యర్థికి ప్రతిపాదించరాదు. స్వతంత్ర అభ్యర్థిని స్థానికంగా పదిమంది ఓటర్లు ప్రతిపాదించాలి. ఖర్చుల వివరాలకు వస్తే గ్రేడ్ 1 మున్సిపాలిటీల్లో ఐదు లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలో 4 లక్షల వరకు గ్రేడ్ 3 మున్సిపాలిటీల్లో మూడు లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థులు నామినేషన్ కు ముందు రోజు బ్యాంకు ఖాతాను తెరిచి ఎన్నికల ఖర్చును సదరు ఖాతా ద్వారా మాత్రమే నిర్వహించాలి. పోటీ చేసే ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చుల రిజిస్టరు నిర్వహించాల్సి ఉంటుంది. పోస్టర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, వాహనాల అద్దె, సమావేశాల నిర్వహణ, సామాజిక మాధ్యమాల ప్రచారం, కార్యకర్తలకు భోజనము, పార్టీ చేసిన ఖర్చులు ఎన్నికల్లో వ్యయం కిందికి వస్తాయి. ఒక అభ్యర్థి నాలుగు కంటే ఎక్కువ నామినేషన్లు వేయకూడదు. ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేసే ఆయా వర్గాల వారు రెవెన్యూ శాఖలో డిప్యూటీ తాసిల్దార్ హోదాకు తగ్గని అధికారి సమక్షంలో చేసిన డిక్లరేషన్ను తప్పనిసరిగా నామినేషన్ పత్రాలకు జత చేయాలి. ఎన్నికల అధికారి నుంచి పొందిన నామినేషన్ కు ఆస్తులు, అప్పులు, ఆదాయాలు, కేసుల వివరాలతో కూడిన అఫడవిట్, అభ్యర్థి ఓటర్ ఐడి, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేసి నామినేషన్ వేయాల్సి ఉంటుంది. ఒకే విడతగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధం అవుతుంది. మంత్రి మండల కూడా ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలపడంతో ఒకటి రెండు రోజుల్లో షెడ్యూల్ ప్రకటించవచ్చని భావిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత 15 రోజుల్లో పోలింగ్ జరుగుతుంది. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే మరుసటి రోజు రీపోలింగ్ నిర్వహించి ఆ తర్వాత రోజు ఓట్ల లెక్కింపు చేపడుతారు. ఫలితాలను ప్రకటిస్తారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. నల్లగొండ నగర కార్పొరేషన్ లో ఏర్పడ్డ సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో 141 వార్డులో ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీల పరిధిలో 171 వార్డులు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో 104 వార్డులు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో 141 వార్డులకు 372 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. 817 బ్యాలెట్ బాక్సులను సిద్ధంగా ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 165 పోలింగ్ కేంద్రాలు 363 బ్యాలెట్ పెట్టెలు, కోదాడ మున్సిపాలిటీలో 91 పోలింగ్ కేంద్రాలు 199 బ్యాలెట్ బాక్సులు, హుజూర్నగర్ మున్సిపాలిటీలో 56 పోలింగ్ కేంద్రాలు 123 బ్యాలెట్ బాక్సులు, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 30 పోలింగ్ కేంద్రాలు 66 బ్యాలెట్ బాక్సులు, తిరుమలగిరి మున్సిపాలిటీలో 30 పోలింగ్ కేంద్రాలు 66 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. సూర్యాపేట జిల్లాలోని మున్సిపాలిటీల్లో గతంలో 850 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఈసారి 800 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అంచనా వేసి 817 బ్యాలెట్ బాక్సులు అవసరమని నిర్ణయించారు. ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు ఎన్నికల సంఘం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్న తరుణంలో రిజర్వేషన్లు తేల్చకుండా ఎన్నికలకు వెళ్లడం రాజ్యాంగ విరుద్ధమని బీసీ సంఘాల నాయకులు అంటున్నారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్స్ కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వము మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావడం సరైనది కాదని బిసి ఐకాస చైర్మన్ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. రిజర్వేషన్లు తేల్చకుండా ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. ఈ మేరకు ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ఈనెల 20 నుంచి నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు 28 శాతానికి పరిమితం చేయడము అన్యాయమన్నారు. నేటి నుంచి బీసీ సంఘాలు ఆందోళనలకు సిద్ధమవుతున్నాయి.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి..)

వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాలను శిక్షణ లో భాగం గా క్షుణ్ణం గా అవగాహనచేసుకోవాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉంటుందన్నారు.ప్రతీ గ్రామం శుభ్రం గా ఉంచాలన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్‌ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, పంచాయతీ రాజ్ చట్టం లోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి ఉండాలన్నారు.కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో యం పి డి ఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, యం పి ఓ లు, నూతన సర్పంచ్ లు పాల్గొన్నారు.




## గణతంత్ర దినోత్సవ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ విసి హాల్ నందు జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ ముఖ్యఅతిథి సందేశానికి శాఖల అభివృద్ధి కార్యక్రమాల నివేదికలను పంపించాలని, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, వివిధ శాఖల అభివృద్ధి తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని జిల్లా స్థాయి కార్యక్రమం ప్రారంభానికి ముందే మండల, గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని ముగించుకొని జిల్లా స్థాయి కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె నరసింహ, అదనపు కలెక్టర్ కె సీతారామారావు, సిపిఓ కిషన్ నాయక్, డిఆఓ అశోక్, డిపిఓ యాదగిరి, ఇన్చార్జ్ డి ఆర్ డి ఎ పి డి శిరీష జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

## సోలార్ మోడల్ విలేజ్ దేశంలోనే విప్లవాత్మక కార్యక్రమం

**ప్రతి ఇల్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలి**

**రాష్ట్రంలో 81 గ్రామాల్లో 1,380 కోట్లు వెచ్చించి ప్రజలకు ఉచితంగా సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు**

**ప్రతి ఇంటికి సంవత్సరానికి 14వేలు ఆదాయం**

**సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం**

**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రతి ఇల్లు, వ్యవసాయ పంపు సెట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం దేశంలోనే కాదు ప్రపంచంలో ఓ విప్లవాత్మక కార్యక్రమమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో డిప్యూటీ సీఎం సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్తును గృహ వినియోగదారులు, వ్యవసాయదారులు వాడుకున్నంత వాడుకొని మిగిలినది రాష్ట్ర విద్యుత్ శాఖకు అమ్ముకునేలా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చులు భరిస్తూ ఏర్పాటుచేసిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం ఓ ప్రత్యేకమైనదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టామని కొడంగల్, బోనకల్ మండలాల్లో పూర్తిగా రాష్ట్రంలో మిగిలిన కొన్ని గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టినట్టు తెలిపారు. ఇళ్లపై కప్పుల పైన మాత్రమే కాకుండా వ్యవసాయ పంపుసెట్ల పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో 1,380 కోట్లు ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలిపారు. బోనకల్లు మండలంలో 22 గ్రామాలకు గాను 306 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో 24 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరం మొత్తం మీద సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఒక కుటుంబం 14 వేల వరకు ఆదా చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉత్పత్తి అయిన సోలార్ విద్యుత్తును ఇంటి అవసరాల కోసం వాడుకునేది వాడుకోగా సంవత్సరం మొత్తంగా కనీసం గా 1086 సోలార్ విద్యుత్ యూనిట్ లను యూనిట్ కు 2.57 రూపాయల చొప్పున విద్యుత్ సంస్థలకు విక్రయిస్తే సంవత్సరంలో ఒక కుటుంబానికి కనీసంగా నాలుగు నుంచి ఐదు వేలు మిగులుతుందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ ఆలోచించి అమలులోకి తెచ్చిన పథకం ఇది అని తెలిపారు. మహిళలు ఇళ్లల్లో ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్ ను పొదుపుగా వాడుకొని ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు విక్రయిస్తే పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుంది కరెంటు బిల్లు కట్టాల్సిన పని ఉండదు. ఈ కార్యక్రమంలో ద్వారా మిగిలే డబ్బును పిల్లల చదువులు, కుటుంబ వైద్య అవసరాల కోసం వినియోగించుకొని కుటుంబాలు ఆర్థికంగా బలపడేందుకు మహిళలు కృషి చేయాలని సూచించారు.

## మదర్ డైరీ ముందు ఉద్యోగుల నిరసన ధర్నా...

**... వేతనాల్లో కోత విధిస్తే ఊరుకోమన్న మాజీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి**

. రాజాపేట జనవరి 19 ప్రభాతవా



మదర్ డైరీ ఉద్యోగుల వేతనాల్లో 30 శాతం కోత విధిస్తామని పాలకవర్గం ప్రకటించడంతో ఆగ్రహించిన ఉద్యోగులు సోమవారం హయత్ నగర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. వారికి మాజీ మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి మద్దతు పలుకుతూ పాలకవర్గం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మదర్ డైరీ నష్టాలకు ఉద్యోగులకు సంబంధమేమిటి అని, వేతనాల్లో కోత విధించడం న్యాయం కాదని అన్నారు. ఈ విషయంపై చైర్మన్ మందడి ప్రభాకర్ రెడ్డి స్పందిస్తూ బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం చెబుతామని సముదాయించడంతో వారం రోజుల్లో స్పష్టతరాణిపక్షంలో విధులను సామూహికంగా బహిష్కరిస్తామని ఉద్యోగులు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సర్పంచులు పనిచేయాలి..

. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.



**కోదాడ, జనవరి 19, ప్రభాతవార్త :** గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు అహర్నిశలు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై గ్రామ సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం సర్పంచులకే ఉంటుందని, అందువల్ల అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరాలంటే వారి కృషి అవసరమన్నారు. సోమవారం స్థానిక కేఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, గ్రామపంచాయతీలకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, అంతర్గత రహదారులు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల విశ్వాసం పొందేలా పాలన సాగించాలని ఆమె హితవు పలికారు. సర్పంచులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు భారీ ఆర్థిక తోడ్పాటు

**... కోదాడ, జనవరి 19, ప్రభాతవార్త :**



కోదాడ మున్సిపాలిటీ ఆవరణలో సోమవారం స్వయం సహాయక సంఘాలకు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రూ.1 కోటి 75 లక్షల విలువైన వడ్డీలేని రుణాల సబ్సిడీ చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబన లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అందుకే ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను కేంద్రంగా చేసుకుని వడ్డీలేని రుణాల సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ నిధులతో మహిళలు చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు విస్తరించుకోవచ్చన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళల జీవితాల్లో భరోసా నింపుతోందని, ప్రతి రూపాయి పేదల సంక్షేమానికే వెచ్చిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డిఈ లక్ష్మి, మెప్మా సి ఓ వెంకన్న, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్య నాయక్ తండాలో ఉపాధి హామీ పథకం కింద నర్సరీ కార్యక్రమం ప్రారంభం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 19 (ప్రభాతవార్త):**



జాజిరెడ్డిగూడెం మండలంలోని నాణ్య నాయక్ తండా గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీలో ఎర్రమట్టి పాకెట్లు నింపే కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నాణ్యతండా సర్పంచ్ కేలోతు కాంతమ్మ హరిలాల్, ఉప సర్పంచ్ గుగులోతు రవి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కావ్య, ఎఫ్ఏ అసిస్టెంట్ ఆరె సైదులు, వార్డు సభ్యులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన పోటీలు.

తిరుమలగిరి జనవరి19 ప్రభాతవార్త.



తిరుమలగిరి పోలీస్ల ఆధ్వర్యంలోరోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన. పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా సోమవారం నాడు తిరుమలగిరి మండల పరిధి మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు దీనిలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై పెయింటింగ్ పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి రోడ్డు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి, పౌరులు సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు తెలపాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉన్నదని కోరారు. బహుమతులుగా తల్లిదండ్రులకు హెల్మెట్ అందించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని కష్టపడి చదువుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

తుర్కపల్లి జనవరి 19 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు . సోమవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 4 వ తేదీన నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల అండర్ 14 విభాగంలో ఖో ఖో పోటీల సెలక్షన్లు నిర్వహించినట్లు తెలిపారు .అందులో భాగంగా తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు బి.బిందు, ఎం ఈశ్వర్ ,ఏ శివకుమార్ , లు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 19, 20 21 తేదీల్లో మహబూబ్నగర్ జిల్లాలోని నారాయణపేట మినీ స్టేడియంలో జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం వినోదారాణి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. రాబోవు రోజుల్లో మంచి ప్రతిభ సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు




## విద్యుత్ లైన్మెన్ మృతి

**మద్దిరాల /జనవరి 19: ప్రభాత వార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం చౌల్లా రామారం గ్రామం విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ గుర్రాల సురేందర్ రెడ్డి మండల పరిధిలోని తన సొంత గ్రామమైన చందుపట్ల లోఅనారోగ్యంతో మృతి చెందగా. వారి పార్థివ దేహానికి అడ్డగూడూరు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ భూక్య ఉమా పూలమాలవేసి నివాళులర్పించారు. సురేందర్ రెడ్డి దహన సంస్కరణ కోసం 30 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్ అందేలా కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. వారి వెంట లైన్ ఇన్స్పెక్టర్ అంజయ్య లైన్మెన్లు బెజ్జంకి ఉపేంద్ర చారి ఎస్కే కాజా నవీల రామచంద్రయ్య కాటం శ్రీను వెంకన్న కాంతారావు శ్రీనివాస్ రెడ్డి గుడిశాల వెంకన్న వై వెంకన్న మచ్చ గిరి అశోక్ గ్రామస్తులు వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి బీరప్ప అశోక్ పేరాల సురేష్ నిమ్మల నరేష్ నారా బోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలభివృద్ధిలో సర్పంచుల పాత్ర ప్రాముఖ్యం

**చింతలపాలెం( ప్రభాతవార్త )డిసెంబర్ 19 :**



గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ప్రాముఖ్యమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. నూతనంగా మండలంలో 16 గ్రామ పంచాయతీలకు ఎన్నికైన సర్పంచులకు కోదాడ కేఆర్ఆర్ కళాశాలలో ఈనెల 23వ తేదీ వరకు జనరల్ ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సోమవారం ప్రారంభమైన ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ ఎమ్మెల్యే పాల్గొన్నారని, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాల్లో ప్రజలందరినీ సమానంగా చూడాలని, పంచాయతీరాజ్ చట్టం, పాలనపై ప్రతి ఒక్క సర్పంచ్ పూర్తి అవగాహన కలిగి ఉండేలా శిక్షణలో ప్రతి అంశంపై అధికారులు అవగాహన కల్పిస్తారని మాట్లాడినట్లు సర్పంచులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్ర రావు, ఎంపిఓ భూపాల్ రెడ్డి, నూతన సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్

తుర్కపల్లి, జనవరి 19 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో వ్యవసాయ బావుల వద్ద లో వోల్టేజ్ సమస్య ఉందని గ్రామ సర్పంచ్ బొత్త రాములు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే మండల విద్యుత్ ఏఈకి తెలపడంతో ఆయన వెంటనే ఆయన విద్యుత్ లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి ట్రాన్స్ఫారాన్ని బిగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, సర్పంచ్ బొత్త రాములు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు లైన్మెన్ కిట్టు యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల వెంకటేశం సాగర్ల బాలరాజు సాప బిక్షపతి, బొత్త ముత్తయ్య ,ఆవుల రాజు ,పాల్గొన్నారు

# నూతన సర్పంచులకు శిక్షణ ప్రారంభం

## 24 అంశాలపై అవగాహన ఐదు విడతలుగా శిక్షణ

**నడిగూడెం, జనవరి 19, ప్రభాతవార్త**

:నూతన సర్పంచులకు ఐదు విడతలుగా ఇచ్చే శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి విడత శిక్షణ సోమవారం ప్రారంభమైంది. జిల్లాలో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మొదటి విడతలో ఏడు మండలాలలోని 112 మంది సర్పంచులకు శిక్షణ ప్రారంభించారు. అనంతగిరి, చింతలపాలెం, మేళ్లచెరువు, చిలుకూరు, హుజూర్నగర్, కోదాడ, నడిగూడెం మండలాలలోని సర్పంచులకు ఈనెల 23 వరకు మొదటి విడత శిక్షణ కోదాడలోని కె.ఆర్ కళాశాలలో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు శిక్షణ ఇస్తారు. రెండో విడత జిల్లాలోని నాలుగు మండలాల్లో 103 మంది సర్పంచులకు శిక్షణ ఇవ్వనున్నారు. గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి, పాలకీడు మండలాల్లోని సర్పంచులకు ఫిబ్రవరి 2 నుంచి ఆరవ తేదీ వరకు ఇవ్వనున్నారు. మూడవ విడతలో నాలుగు మండలాల్లోని 111 మంది సర్పంచులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఆత్మకూర్ ఎస్, తుంగతుర్తి,చివ్వెంల , సూర్యాపేట మండలాల్లోని సర్పంచులకు ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు శిక్షణ ఇవ్వనున్నారు. నాలుగో విడతలో ఆరు మండలాల్లోని 109 మంది సర్పంచులకు ఫిబ్రవరి 16 నుంచి 20వ తేదీ వరకు శిక్షణ ఇస్తారు. పెన్ పహాడ్, జాజిరెడ్డిగూడెం, నాగారం, నూతనకల్, తిరుమలగిరి మండలాలలోని సర్పంచులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఐదో విడతలో రెండు మండలాలలోని 51 మంది సర్పంచులకు ఫిబ్రవరి 23 నుంచి 27వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నారు. మోతే, మునగాల మండలాల్లోని సర్పంచులకు శిక్షణ ఇస్తారు. మొదటి విడత శిక్షణ సోమవారము కోదాడలోని కెఆర్ఆర్ కళాశాలలో ప్రారంభించారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామ పాలన వ్యవస్థలు, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పంచాయతీ అధికారులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల బాధ్యతల విషయమై శిక్షణ ఇచ్చారు. ప్రాథమిక లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, పారిశుద్ధం, సమావేశాలు నిర్వహణ, స్టాండింగ్ కమిటీల ఏర్పాటు, వన మహోత్సవం, నిధులపై ఆడిట్, ప్రజారోగ్యం, జనన మరణాల నమోదు, నిధుల వినియోగము తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.




## కాంగ్రెసులో చేరిక



**నడిగూడెం, జనవరి 19, ప్రభాతవార్త**

ండలం లోని రత్నవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ వీరగోవిందు తో పాటు సీనియర్ నాయకుడు గోగుల లక్ష్మయ్య బిఆర్ఎస్ పార్టీ ని వీడి సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీ లను వీడి పలు పార్టీ ల నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో రత్నవరం గ్రామ మాజీ సర్పంచులు పసుపులేటి వినయవర్ధన్, రామిని విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు సోమ గానిరవిగౌడ్ పాల్గొన్నారు.

## మాధవరం గ్రామాల్లో ఎలక్షన్ మేనిఫెస్టో అమలు

**మునగాల, జనవరి 19, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మాధవరం లోఎలక్షన్లకు ముందు గ్రామంలో విడుదల చేసిన మేనిఫెస్టో ప్రకారం ఆడపిల్ల జన్మించిన కుటుంబ సభ్యులకు రూ 5000 లను సర్పంచ్ ఆరే సురేందర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా పలు అభివృద్ధి పనుల పై మేనిఫెస్టో విడుదల చేయడంతో పాటు గ్రామంలో ఆడకూతురు జన్మించిన ఇంటికి 5000 ఇస్తామని చెప్పిన వాగ్దానం మేరకు అందించినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన బుసిగంపల నవీన్ ద్ర సంధ్య కుటుంబానికి అందించినట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పని అమలు అయ్యే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల కతీతంగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి గ్రామస్తులు యూత్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించడం అభినందనీయం



**మునగాల ,జనవరి 19, ప్రభాతవార్త :**

గ్రామాల్లో మహిళలకు ఉచిత వైద్య శిబిరాల తో ప్రత్యేక వైద్య సేవలు అందించడం అభినందనీయమని తాసిల్దార్ సరిత అన్నారు. మండల పరిధిలోని మండల పరిధిలోని నరసింహపురం లో వికాస తరంగిణి మహిళా ఆరోగ్య వికాస్ సేవలు అందించడం పట్ల వారిని ప్రశంసించారు. నూతన గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ గ్రామ అభివృద్ధి తో పాటు గ్రామంలోని మహిళ ఆరోగ్యం పట్ల ముందస్తు జాగ్రత్తలు తెలియజేసే విధంగా శిబిరాలు ఏర్పాటు చేయటం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఇలాంటి వైద్య సేవలు అందించి గ్రామస్తులకు వైద్య ఖర్చుల్లో ఆర్థిక భారం తగ్గించే విధంగా చూసుకోవాలన్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో కోదాడ మహిళా వికాస్ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు ముఖ్యమైన ఆరోగ్య సమస్యలు గర్భాశయ, రొమ్ము పరీక్షల ను నిర్వహించారు. ఈ శిబిరాన్ని 150 మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ , ఆకు పాముల సర్పంచ్ విలాసకవి వసుంధర రమేష్ రాజు. బొబ్బిలి లావణ్య వెంకటరెడ్డి, వేమూరి సతీష్ ,గ్రామ ఉపసర్పంచి రెడ్డబోయిన ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు. వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్. కోదాటి గురవయ్య. డాక్టర్లు మాధవి. రసజ్ఞ రెడ్డి మహిళ కార్యకర్త. గుండా లక్ష్మి నాగమణి సుశీల పుష్పావతి. కోటేశ్వరరావు చంద్రయ్య. ఆలయ ప్రధాన అర్చకులు ముడుం బై శేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**మునగాల, జనవరి 19, ప్రభాతవార్త**

: మండల పరిధిలోనిసీతానగరం తండా చెందిన సుమారు 50 మంది వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కోదాడ మాజీ ఎమ్మెల్యే బోల్లం మల్లయ్య యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను కొనసాగిస్తలేదని, కాంగ్రెస్ పార్టీకి ప్రజా సమస్యల పరిష్కారం కంటే వారికొచ్చే కమీషన్ల మీదనే ఎక్కువగా దృష్టిపెడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఈ ప్రాంతంలో బీడు భూములు ఎక్కువగా కనిపించేవని తెలంగాణ రాష్టం ఆవిర్భవించి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ ప్రాంతానికి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేశారని, మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పాలన రాగానే మళ్లీ పాత రోజులే కనిపిస్తున్నాయని తెలిపారు.రాష్టానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీఆర్ఎస్ పార్టీనీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్, కందిబండ సత్యనారాయణ, తొగరు రమేష్ , నాగరాజు, వెంకన్న శ్రీను పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

**మునగాల, జనవరి 19, ప్రభాతవార్త**

:20252026 సంవత్సరానికి గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యవసాయ పనిముట్లను రైతులకు 40 నుంచి 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నారని ఏవో బి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో ఆసక్తి గల రైతులు తమ యొక్క దరఖాస్తును స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని ఆయన కోరారు.శీది,శీగి, మహిళా, చిన్న మరియు సన్నకారు (5ఎకరాల లోపు ఉన్న) రైతులకు 50 సబ్సిడీ వుంటుంది అని తెలిపారు. పెద్ద రైతులకు 40 సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీనిలో భాగంగా మునగాల మండలానికి మండలానికిబ్యాటరీ లేదా చేతి పంపులు, తైవాన్ స్ప్రేయర్లు,రోటవేటర్లు, విత్తనాలు ఎరువులు వేసే సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, కల్టివేటర్లు, వీల్స్,ట్రాక్టర్ తో గట్లు కాలువలు చేసే బండ్ ఫార్మర్, పవర్ విడర్, పవర్ టిల్లర్లు,మొక్కజొన్న విత్తనాలు వలిసే మిషన్, తదితర వ్యవసాయ పనిముట్లు రైతులకుసబ్సిడీ పై అందించేందుకు అందుబాటులో ఉన్నాయని దరఖాస్తు ఫారం,పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,ట్రాక్టర్ కు సంబంధించిన పనిముట్లు అయితే ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ ( భార్య పేరు మీద, భర్త పేరు మీద ట్రాక్టర్ ఉన్న పర్వాలేదు) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు 2తీసుకొని మునగాల మండల వ్యవసాయ అధికారి కార్యాలయము నందు సంప్రదిస్తే రైతు కట్టవలసిన నగదు డిడి పూర్తిగా తెలియజేస్తామని ఆయన తెలిపారు.

## కవిత కాలేజ్ లో విద్యార్థులకు కాంపిటీషన్ పోటీలు



**చిలుకూరు, జనవరి 19,ప్రభాతవార్త :**

సూర్యాపేట జిల్లా పోలీస్ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం చిలుకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కవితా కాలేజీలో విద్యార్థులకు కాంపిటీషన్ నిర్వహించారు ఈ సందర్భంగా డ్రాయింగ్ ఎస్సే రైటింగ్ రోడ్డు భద్రత రా అంశాలపై కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు రంగోలి ఫెస్టివల్ కైట్ ఫెస్టివల్ రోడ్డు భద్రత నియమాలు తదితర అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై పి మాట్లాడుతూ వాహనదారుల రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు రోడ్డుపై ఉన్న సూచిక బోర్డులను గుర్తించాలన్నారు అతివేగంతో ప్రమాదాలు జరుగుతున్నందున ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




**నడిగూడెం, జనవరి 19, ప్రభాతవార్త :**

స్థానిక కస్తూరిబా పాఠశాలలో సోమవారము రోడ్డు భద్రత అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్థానిక ఎస్సై అజయ్ కుమార్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమనిబంధనలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకే పోటీలను నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ పారిశ్రామికరణ ను ప్రోత్సహించాలి



**త్రిపురారం, జనవరి 19. ప్రభాతవార్త:.**

రైతులను పారిశ్రామిక కరణ వైపు మళ్ళించే దిశలో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడంలో ఆవలంబిస్తున్న పారిశ్రామిక విధానం ను ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వ సభ్యులు విశ్రాంత అదనపు సంచాలకులు డాక్టర్ రవి ఇస్రాని అన్నారు. మండలంలోని దుగ్గేపల్లి గ్రామంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ముువ్వా రామారావు ఆధ్వర్యంలో లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన గొర్రెల,మేకల,కోళ్ళ డైరీ యూనిట్లను సోమవారం కేంద్ర బృంద సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ రకాల డైరీ యూనిట్లను ఏర్పాటు చేయటంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న 50!! రాయితీని వినియోగించుకుని వాటిని పెంచి మార్కెటింగ్ చేయడంతో పాటు అధిక మాంసోత్ప త్తుల ఎగుమతికి దోహదం చేసేందుకు నిర్వాహకుల సంకల్పం, పనితీరు అభినందనీయమన్నారు. వాటిని విస్తృతపరిచి సన్న, చిన్న కారు రైతులకు వాటిని అందించి ప్రోత్సహించేలా చూడాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో డైరీ నిర్వాహకులు చూపిన స్ఫూర్తి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు డాక్టర్ కే.అనిల్, పశుసంవర్ధక శాఖ అదనపు సహాయ సంచాలకులు డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, మండల పశువైద్యాధికారి చందూరి నాగేంద్ర, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అసిమ్ హుస్సేన్, నిర్వాహకులు ముువ్వా రామారావు తదితరులున్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవ గాహన కలిగి ఉండాలి



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 19**

సైబర్ నేరాలపై విద్యార్థులు అవ గాహన కలిగి ఉండాలని విజయపురి నార్త్ టౌన్ ఎస్ఐ ముత్తయ్య అన్నారు. స్థానిక ఇండియన్ ప్రిన్సెస్(ఐ.పి.ఎస్) పాఠశాలలో విద్యార్థులకు సోమవారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ జాన్వేస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.మహిళలు, చిన్న పిల్లలపై నేరాలు ఎక్కువయ్యాయన్నారు. విశృంకల పాశావికమైన ఆలోచనల విధానాల వలన ఇటువంటివి చోటు చేసుకుంటున్నాయని, వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనస్సుల్లో మార్పు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, ఉపేంద్ర, ఝాన్సీ డేవిడ్,ఝాన్సీ తదితరులున్నారు.




# మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**పెద్దవూర జనవరి 19 ప్రభాతవార్త**

మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి సర్పంచ్ మెండే ముత్యాలు అన్నారు. సోమవారం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ వంగూరి సైదమ్మ ఇరుమాదినర్సి రెడ్డి ఇరుమాది సరిత నడ్డి సాంబయ్య జూపల్లి నిరోష కోటేష్ జూపల్లి వెంకన్న ఇరుమాది అంజమ్మ సోమయ్య చారి ఇస్రం కృష్ణ దుగ్యాల భారతమ్మమహిళలు తదితరులు పాల్గొన్నారు

# నిర్దేశిత లక్ష్యాల మేరకు మొక్కల్ని పెంచాలి

**త్రిపురారం, జనవరి 19. ప్రభాతవార్త:.**

వాతావరణంలో కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనాన్ని పెంచేందుకు గ్రామాలలో ఏర్పాటుచేసిన వన నర్సరీల ద్వారా నిర్దేశిత లక్ష్యాల మేరకు మొక్కలు పెంచాలని పెద్దదేవులపల్లి సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న వన నర్సరీ పనులను పరిశీలించారు. 2025 2026 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతి ఇంటికి ఆరు మొక్కలను అందించే లక్ష్యంతో నిర్దేశించిన 8200 మొక్కల పెంపకానికి బ్యాగులలో మట్టి నింపే పనిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకానికి నాణ్యమైన ఎర్ర మట్టిని వినియోగించి నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని నూరు శాతం లక్ష్యాలను పూర్తిచేశాలా చూడాలన్నారు. అదేవిధంగా కాలుష్యరహిత తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబటి రాము, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ధైద రవి, పంచాయతీ కార్యదర్శి నూనె నిరంజన్, వార్డు సభ్యులు, క్షేత్ర సహాయకులు అంబటి లలిత తదితరులున్నారు.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడల సమావేశం



**హాలియా (తిరుమలగిరి సాగర్ )జనవరి 19 ప్రభాతవార్త**

: సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ భిక్షంరాజు ఏంఈఓ కొనమంచిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కప్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశం ముఖ్య ఉధ్యేశం గ్రామ స్థాయిలో నిర్వహించే క్రీడల్లు అథ్లెటిక్స్ కబడ్డీ వాలీబాల్ ఫుట్ బాల్ కోకో యోగ లో ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 21వ తేదీలోపు ఆన్లైన్ లో నమోదు చేయించుకోగలరని అన్నారు. పూర్తి వివరాలకు మండల ఫిజీకల్ డైరెక్టర్ సత్యనారాయణ రిటైర్డ్ పిఈటి పసుపులేటి జ్వాలా నర్సింహా రావు ని సంప్రదించాలి అని ఈ ప్రకటన ద్వారా తెలియపరిచారు ఫోన్ : 9949451106, 6303232480

# పాఠశాల అభివృద్ధి కి లక్ష రూపాయలు విరాళం



**హాలియా (తిరుమలగిరి సాగర్ )జనవరి 19,ప్రభాతవార్త :**

తిరుమలగిరి పెద్దలు పూర్వ విద్యార్థులు యూత్ సమిష్టి గా కలిసి ఎంతో మంది జాతీయ స్థాయి క్రీడాకారులను విద్యా వంతులను ఉద్యోగ వంతులుగా తీర్చి దిద్దినఅమ్మ ఒడి లాంటి పాఠశాల పై మమకారం తో ఎంతో కొంత మన వంతుగా అభివృద్ధి లో భాగస్వామ్యం అవ్వాలి అనే ఆలోచనతో ముందడుగు వేయగా మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ అభివృద్ధి చేయాలి అనే సంకల్పం తీసుకున్నారు. తిరుమలగిరి సాగర్ గ్రామ యూత్ కోరిక మేరకు బూసిరెడ్డి ఫౌండేషన్ అధినేత పాండురంగా రెడ్డి ఆదివారం లక్ష రూపాయలు విరాళం యువతకు అందజేసారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,పిట్టల కృష్ణ, పసుపులేటి జ్వాలా నరసింహా రావు,మహేశ్వరం రాంబాబు, షేక్ అక్రమ్,బీరల రామకృష్ణా రెడ్డి,వినయ్,చవ్వా నవీన్ రెడ్డి,చెన్నకేశవ రెడ్డి,పసుపులేటి నితిన్,మురళి,ముస్తాఫ,వల్లభ, బ్రహ్మాం,మల్లయ్య, నారాయణ,చాంద్ బాషా, నరేష్,పిట్టల కృష్ణ మరియు గ్రామ యూవకులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీకేఎస్ క్యాలెండర్ ఆవిష్కరన

**హాలియా, ప్రభాత వార్త, జనవరి 19:**

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను హాలియాలోని ప్రోహిబిషన్ అండ్ ఎక్సయిజ్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఎక్సయిజ్ సబ్ ఇన్ స్పెక్టర్ రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు వేములకొండ పుల్లయ్య, మండల అధ్యక్షుడు నర్సింగ్ సైదులు, కార్యదర్శి కాట్నం పరమేష్, ఉపాధ్యక్షుడు కాసాని సత్తయ్య, మండల కమిటీ సభ్యులు కాసాని జానయ్య, పానుగుండ్ల సైదులు, కాట్నం నవీన్, వడ్డెగోని వెంకన్న, కాట్నం సైదులు, వడ్డెగోని యాదయ్య, కాట్నం సైదులు, ఎక్సయిజ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 19:**

మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ వారికి వడ్డీ లేని రుణాలు అందిస్తుందని నాగార్జున సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేయడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నాడు వైయస్సార్ హయాంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించి కాంగ్రెస్ పార్టీ మాత్రమే మహిళా సంక్షేమానికి కృషిచేసిందని అటు తర్వాత వచ్చిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మహిళలను విస్మరించిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కలిబొల్లి కబుర్లు చెప్పడం టిఆర్ఎస్ ఆనవాయితీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో 305 కోట్లు, నల్గొండ జిల్లాలో 66 కోట్లు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 13 కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాల కింద సంఘాలకు అందజేశామని అందులో హాలియా మున్సిపాలిటీ కిందనే నల్గొండ తర్వాత అత్యధికంగా ఒక కోటి 10 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళా శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని వాటితో పాటు సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నాణ్యమైన చీరలు పంపిణీ, క్యాంటీన్లు, పెట్రోల్ పంపులు ఏర్పాటు చేస్తూ వారిని ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా అనుమల మండలంలోని పలువురికి మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, ఎడవల్లి నరేందర్ రెడ్డి, ఆంగోతు భగవాన్ నాయక్, చింతల చంద్రారెడ్డి, గౌనీ రాజా రమేష్ యాదవ్, వెంపటి శ్రీనివాస్, మరల చంద్రారెడ్డి, మాలే సత్య నారాయణరెడ్డి, ఎంపీడీవో సుజాత, మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి, తాసిల్దార్ రఘు, ప్రసాద్ నాయక్, చల్లా మట్టారెడ్డి, పొదిలి కృష్ణ, కుకడాల ఆంజనేయులు, నేర్మటి వెంకటరెడ్డి, చెరుపల్లి ముత్యాలు, ఆర్ ఐ రఘు, రాజా ప్రసాద్, సుబ్బారావు, సోమశేఖర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అడ్మిషన్ రిజిష్టర్ అప్పగించడంలో నిర్లక్ష్యం

## బాధ్యత కలిగిన అధికారులపై చర్యలు తీసుకోవాలి:

**మర్రిగూడ, జనవరి 19 (ప్రభాత వార్త):**

మర్రిగూడ మండలంలోని జడ్పీ హైస్కూల్ (శ్రీబీలీ)కు సంబంధించిన 1955-1971 సంవత్సరాల విద్యార్థుల అడ్మిషన్ రిజిష్టర్‌ను ఇప్పటివరకు సంబంధిత మర్రిగూడ జెడ్పి హెచ్ఎస్ హైస్కూల్ కు అప్పగించకపోవడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. పుట్టిన తేది నిర్ధారణకు కీలకమైన ఈ రిజిష్టర్‌ను 2013లో దేవరకొండ డిప్యూటీ డీఈవో కోర్టుకు అప్పగించినట్లు అధికారులు అప్పట్లో వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ విషయమై దాఖలైన కేసులో 04082022న కోర్టు తీర్పు వెలువడినప్పటికీ, ఇప్పటివరకు ఆ రిజిష్టర్‌ను సంబంధిత మర్రిగూడ జడ్పీ హైస్కూల్‌కు అప్పగించలేదని ఫిర్యాదారుడు, సామాజిక కార్యకర్త బాణాల కృపాచారి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు అనంతరం కూడా హెడ్‌మాస్టర్, డిప్యూటీ డీఈవో, డీఈవో స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై ఇప్పటికే నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి, డిప్యూటీ డీఈవో, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి స్పందన రాలేదని తెలిపారు. రిజిష్టర్ కోసం దేవరకొండ కార్యాలయానికి మూడు సార్లు వెళ్లడంతో పాటు రూ.6,000కు పైగా వ్యక్తిగత ఖర్చులు చేసినట్లు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ పేర్కొన్నారు. అయితే మర్రిగూడ జడ్పిహెచ్ఎస్ హెడ్‌మాస్టర్ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కోర్టు నుంచి రిజిష్టర్ తీసుకురావాలంటే మరో రూ.10,000 ఖర్చవుతుందని హెడ్‌మాస్టర్ చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని కృపాచారి విమర్శించారు. ప్రతి పాఠశాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తుంటే, ఆ నిధులు ఏ విధంగా వినియోగిస్తున్నారో తెలియడం లేదని బాణాల కృపాచారి ప్రశ్నించారు. మర్రిగూడ మండలంలోని జడ్పిహెచ్ఎస్ కు చెందిన పూర్వ విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ కీలక అడ్మిషన్ రిజిష్టర్‌ను వెంటనే పాఠశాలకు అప్పగించకపోతే, బాధ్యత కలిగిన అధికారులు హెడ్‌మాస్టర్, డిప్యూటీ డీఈవో, డీఈవోపై కఠిన చర్యలు తీసుకోవాలని కృపాచారిడిమాండ్ చేశారు.




## వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**మర్రిగూడ జనవరి 19 ప్రభాతవా**

మర్రిగూడ: మర్రిగూడ మండలం వార్త క్యాలెండర్ మర్రిగూడ ఎస్ఐ ఎం. కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్తాపత్రిక సమాజంలో నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలి. ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా రాసి, ప్రజల గొంతుకగా నిలవాలి అని అన్నారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువచ్చే విధంగా వార్తాపత్రిక పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మర్రిగూడ మండలం మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, శివన్నగూడెం గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి, రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ, ఏఐవైఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, సిపిఎం మండల నాయకులు సలవోజు రామలింగ చారి, ఏఐవైఫ్ మండల కార్యదర్శి ఇస్కిల మహేందర్, బల్లెం అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ పై దాడులు

**మునగాల, జనవరి 19, ప్రభాతవార్త**

: ఓటమిని జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ పై దాడులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. ఇటీవల మాదారంలో గడ్డివాము దగ్ధమైన సంఘటనను ఆయన సోమవారం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడవ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా మున్నా లింగయ్య పోటీ చేసి ఘన విజయం సాధించడంతో పాటు, గ్రామ సర్పంచ్ స్థానం బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్నారన్నారు లింగయ్య తమ పశువుల కోసం సేకరించుకున్న గడ్డివామును ప్రత్యర్థులు రెండు రోజుల పెట్రోల్ పోసి దగ్ధం చేశారు అన్నారు. నియోజకవర్గలోని మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడంతో జీర్ణించుకోలేని ప్రత్యర్థులు అప్పటి నుంచి గ్రామాలలో పలు రకాల చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ దిమ్మలు పగులకొట్టడం, శ్రేణులపై వ్యక్తిగత దాడులు చేయడం, కార్యకర్తలకు ఆస్తి నష్టం చేయడం వంటి అనేకంగా జరుగుతున్నాయని ఇదంతా స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రోత్సాహంతోనే అవుతుందని ఆరోపించారు. దీనికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ఈ ఘటనలలో ఇప్పటివరకు స్థానిక పోలీసులు నిందితులనుగుర్తించకపోవడం తీవ్ర



అనుమానాలకు తావిస్తోందన్నారు. పోలీసులు తమ విచారణలో జాప్యం చేయడం చూస్తుంటే, అధికార పార్టీ నాయకులకు స్థానిక పోలీసులు ఎలా వత్తాసు పలుకుతున్నారో స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. పోలీసులు స్పందించి, గడ్డివాము దగ్ధానికి కారణమైన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ అరే సురేందర్ రెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్ ,తోగరు రమేష్, కంది బండ సత్యనారాయణ , కార్యకర్తలు పాల్గొన్నారు

## పి.ఆర్.ఆర్. ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**మర్రిగూడ, జనవరి 19:ప్రభాతవా**



పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో పి.ఆర్.ఆర్. ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సులభంగా సిద్ధమయ్యే విధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను సోమవారం కలెక్టర్, ఎస్పీలు తమ క్యాంపు కార్యాలయాల్లో ఆవిష్కరించారు. సామాజిక స్పృహతో ప్రతి విద్యార్థికి విద్య అందించాలనే లక్ష్యంతో పి.ఆర్.ఆర్. ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొందించిన స్టడీ మెటీరియల్ వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సేవలకుగాను ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండు రం గారావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ జంగారెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు బొమ్మరబోయిన వెంకన్న పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సర్పంచులు పనిచేయాలి..

**. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.**

కోదాడ, జనవరి 19, ప్రభాతవార్త : గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు అహర్నిశలు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై గ్రామ సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం సర్పంచులకే ఉంటుందని, అందువల్ల అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరాలంటే వారి కృషి అవసరమన్నారు. సోమవారం స్థానిక కేఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె



మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, గ్రామపంచాయతీలకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, అంతర్గత రహదారులు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల విశ్వాసం పొందేలా పాలన సాగించాలని ఆమె హితవు పలికారు. సర్పంచులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు

## మదర్ డైరీ ముందు ఉద్యోగుల నిరసన ధర్నా...

**... వేతనాల్లో కోత విధిస్తే ఊరుకోమన్న మాజీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి**

**. రాజాపేట జనవరి 19 ప్రభాతవా**



మదర్ డైరీ ఉద్యోగుల వేతనాల్లో 30 శాతం కోత విధిస్తామని పాలక వర్గం ప్రకటించడంతో ఆగ్రహించిన ఉద్యోగులు సోమవారం హయత్ నగర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. వారికి మాజీ మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి మద్దతు పలుకుతూ పాలకవర్గం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మదర్ డైరీ నష్టాలకు ఉద్యోగులకు సంబంధమేమిటి అని, వేతనాల్లో కోత విధించడం న్యాయం కాదని అన్నారు. ఈ విషయంపై చైర్మన్ మందడి ప్రభాకర్ రెడ్డి స్పందిస్తూ బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం చెబుతామని సముదాయించడంతో వారం రోజుల్లో స్పష్టతరాణిపక్షంలో విధులను సామూహికంగా బహిష్కరిస్తామని ఉద్యోగులు తెలిపారు.

## స్వయం సహాయక సంఘాలకు భారీ ఆర్థిక తోడ్పాటు

**... కోదాడ, జనవరి 19, ప్రభాతవార్త :**

కోదాడ మున్సిపాల్టీ ఆవరణలో సోమవారం స్వయం సహాయక సంఘాలకు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రూ.1 కోటి 75 లక్షల విలువైన వడ్డీలేని రుణాల సబ్సిడీ చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబన లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అందుకే ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను కేంద్రంగా చేసుకుని వడ్డీలేని రుణాల సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ నిధులతో మహిళలు చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు విస్తరించుకోవచ్చన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళల జీవితాల్లో భరోసా నింపుతోందని, ప్రతి రూపాయి పేదల సంక్షేమానికే వెచ్చిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ,ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డిఈ లక్ష్మి, మెప్మా సి ఓ వెంకన్న, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ కార్యక్రమం

**కొండమల్లేపల్లి, జనవరి19, ప్రభాతవార్త:**



ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని చిన్న అడిశర్లపల్లి గ్రామ సర్పంచ్ పందుల వెంకటయ్య గౌడ్ రైతులకు సూచించారు. సోమవారం రోజున మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామపంచాయతీలో పశుగణాభివృద్ధి,పశుసంవర్ధకశాఖ మండల వైద్యకారి గంధం నాగయ్య ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులను వేయించారు. పాడి రైతుల పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం, లింగ నిర్ధారణ గురించి, పాడి రైతులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పాడి పశువులకు, గొర్రెలకు, మేకలకు వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర భూతరాజు సైదులు, వెంకటయ్య, పద్మ, గ్రామ ఉపసర్పంచ్ గడ్డం గిరి, భూతరాజు లక్ష్మయ్య, రైతులు గుండాల అయోధ్య, గోవర్ధన్, రమేష్, యాదయ్య, మల్లయ్య, లింగయ్య, శీనయ్య పాల్గొన్నారు.

# అత్యవసర ఆఫ్ సైట్ మాక్ డ్రిల్

## ఫైప్లైన్ ప్రమాద సమయాల్లో జాగ్రత్తల పట్ల అవగాహన

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 19





ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఐఓసీఎల్ – ఎస్ ఈ ఆర్ పి ఎల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా నెమ్మని గ్రామ పరిధిలోని పి హెచ్ పి ఎల్ చైనేజ్ 1169 వద్ద సోమవారం లెవల్-III అత్యవసర ఆఫ్సైట్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఫైప్లైన్ లీకేజ్ ప్రమాదం పెద్ద పూల్ ఫైర్గా మారినట్టుగా ఊహించిన సన్నివేశంతో ఈ డ్రిల్ను చేపట్టారు. డ్రిల్లో జిల్లా యంత్రాంగం, ఫైర్ సర్వీసు, పోలీస్ శాఖ, డి ఎం హెచ్ ఓ, ఆర్డబ్ల్యూఎస్ ఎంబీ అధికారులతోపాటు మ్యూచువల్ ఎయిడ్ పార్టనర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ ఎంత త్వరగా స్పందిస్తాయి, ఫైర్ఫైటింగ్ పరికరాలు, ఎం ఓ ఎస్ ఆర్ యు వాహనం, ఫైర్ టెండర్లు, ఇన్ఫ్లేటబుల్ లైట్ టవర్ల విని యోగం, మరియు విభాగాల మధ్య సమన్వయాన్ని ఐఓసీఎల్ అధికారులు అంచనా వేశారు.అదే సందర్భంలో ఫైప్లైన్ రైట్ ఆఫ్ వే సమీప గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఫైప్లైన్ ప్రమాదం సమయంలో పాటించాల్సి న ఢ్యూస్డోంట్స్ గురించి వివరించడమే లక్ష్యంగా ప్రజలను ఆహ్వానించారు. మ్యూచువల్ ఎయిడ్ పార్టనర్లు, జిల్లా పరిపాలన, పోలీసు సిబ్బంది, ఫైర్ సర్వీసుల చురుకైన సహకారంతో మాక్ డ్రిల్ విజయ వంతంగా ముగిసిందని ఐఓసిఎల్ అధికారులు సోహన్ మాలాకర్,శంకర్ నారాయణ్, బృంద సభ్యులు ప్రకటించారు.




# నరసింహకు పార్టీ సభ్యత్వమే లేదు..సంబంధం ఎక్కడిది???

నార్కట్ పల్లి, ప్రభాతవార్త జనవరి 19



పార్టీ సభ్యత్వమే లేనివారు మరో పార్టీలో చేరడానికి ఈ పార్టీ పేరు వాడుకోవడం సమంజసం కాదని సభ్యత్వమే లేని వారికి పార్టీతో సంబంధం ఎక్కడిదని ప్రశ్నిస్తున్నారు సిపిఐఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న. సోమవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. సిపిఐ(ఎం) పార్టీ మాజీ మండల కార్యదర్శి గాలి నరసింహ సిపిఐలో చేరాడని పలు పత్రికల్లో వచ్చిన వార్తలు ఖండిస్తున్నామని ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అన్నారు. పత్రికల్లో వచ్చిన వార్తల పట్ల ఆయన స్పందిస్తూ 2023లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో గాలి నరసింహ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేయడం వలన ఆయనను సిపిఐ (ఎం) పార్టీ దూరంగా పెట్టడం జరిగింది. ఆయనకు, సిపిఐ(ఎం) పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, గత రెండు సంవత్సరాలుగా పార్టీ సభ్యత్వం కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఇప్పుడు సిపిఐ(ఎ)ఎం పార్టీ నుండి ఇతర పార్టీలకు చేరుతున్నానని చెప్పుకునే అర్హత కూడా ఆయనకు లేదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# రామలింగయ్య జ్ఞాపకార్థంగా అన్నదానం

నార్కెట్పల్లి జనవరి 19 ప్రభాతవార్త



నార్కెట్ పల్లి వాస్తవ్యులు మిర్యాల రామలింగయ్య జ్ఞాపకార్థంగా భిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100 మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 480రోజున అన్నదానం చేశారు ఆయన కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమావాస్య రోజున మా నాన్న ఈ అన్నదానం రూపంలో మరోసారి నిరుపేదల ఆకలి రూపంలో కనిపిచ్చినట్లు మా కుటుంబం మొత్తానికి ఎంతో సంతోషాన్ని కలిగించిదని, ఇటువంటి అవకాశం కల్పించిన మనం స్వచ్ఛంద సంస్థ కి, నిర్వాహకులు దైవ నాగరాజు కు ధన్యవాదములు తెలిపారు.మేము సమాజంలో ఇంత గొప్ప పేరుతో ఉండానికి మా అమ్మ నాన్నల కష్టం కృషి ఎంతో ఉంది. వారి మేలు ఈ జన్మలో తీర్చుకోలేము, కానీ ఈ విధంగా అన్నదానం చేసి వారికి సంతృప్తి కల్పించామన్న ఆనందం కలిగింది.ఈ కార్యక్రమం లో భార్య మిర్యాల రాజేశ్వరమ్మ, కొడుకులు కోడళ్ళు,మిర్యాల సత్యనారాయణ సహజ, మిర్యాల శ్రీనివాసులు శ్రావంతి, మిర్యాల నవీన్ కుమార్ తేజ శ్రీ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 19



తెలంగాణకే తల మాణికమైనటువంటి దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రస్తుత సేవ క్షేత్రం నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుండి ప్రారంభం కానున్నాయి. సోమవారం వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు, ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఆలయ సిబ్బంది, సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూలల నుండే కాకుండా అశేషంగా భక్తులు విచ్చేస్తారు కావున వారికి ఎటువంటి అసౌకర్యాలు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణ, జిల్లా నాయకులు రేగటి నవీన్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్, నాయకులు గడుసు శశిధర్ రెడ్డి, మల్ల శంకర్,వెంకట్ రెడ్డి, రేగటి శ్రీనివాస్ రెడ్డి, గౌరిదేవి రాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

నార్కెట్పల్లి జనవరి 19 ప్రభాతవార్త



భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న చెరువుగట్టు దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. ఆలయ పాలకమండలి డైరెక్టర్గా ఎన్నికైన నార్కెట్పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన గద్దగుటి యాదగిరిని సోమవారం ఆయన శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి పాలకమండలి అందరూ కూడా ఆలయ ప్రాశస్త్యాన్ని చాటుతూ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పశుపతి, కొరివి శివరాం, తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 19



రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నార్కెట్పల్లి మండలం, కొండపాక గూడెం గ్రామ వాస్తవ్యులు భీష్మవారికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సోమవారం స్థానిక నాయకులు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆపన్న హస్తం అందజేయడంలో ఎల్లవేళలా ముందు ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జేడిమల్ల చలపతి రెడ్డి,మాజీ అధ్యక్షుడు మామిడి సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు దాసరి శివరాజు, తిరుగుడు నగేష్, మాదుగుల యాదగిరిరావు, మేకల రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లా,ఫార్మసీ కాలేజీల ఏర్పాటు విద్యార్థుల ఉద్యమ ఫలితం...

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 19



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నూతనంగా లా, ఫార్మసీ కాలేజీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో యూనివర్సిటీలో విద్యార్థులు మిఠాయిల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం జి యు బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ ఇది పూర్తిగా విద్యార్థుల ఉద్యమాల ద్వారానే సాధ్యమైన చారిత్రక విజయం అని పేర్కొన్నారు. గత దశాబ్దాలుగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో లా, ఫార్మసీ కాలేజీల కోసం విద్యార్థులు నిర్వహించిన ధర్నాలు, నిరసనలు, పోరాటాల ఫలితంగానే నేడు ఈ నిర్ణయం వచ్చిందని తెలిపారు.విద్యార్థుల ఐక్యత, నిరంతర ఉద్యమ స్ఫూర్తి వల్లనే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగి ఈ విజయం సాధ్యమైందని, ఇది యూనివర్సిటీ చరిత్రలో విద్యార్థి ఉద్యమాల గెలుపుగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శివ మోహన్ శంకర్ మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు అవగాహన సదస్సు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 19

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఎన్ ఎస్ ఎస్ సెల్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు సిపిఆర్ ఏ ఈ డి అండ్ బేసిక్ ఫస్ట్ ఎయిడ్ ప్రోగ్రాం ఒక రోజు అవగాహన సదస్సు నేడు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు జాతీయ సమన్వయకర్త డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అందరూ తప్పనిసరిగా ఉదయం 10 గంటల వరకు హాజరు కావాలని తెలిపారు.



# తమది రైతు పక్షపాత ప్రభుత్వం

రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



**నల్గొండ ప్రభాతవార్త జనవరి 19 ;** సోమవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 8 కోట్ల రూపాయల విలువచేసే వ్యవసాయ యంత్ర పరికరాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. 2 లక్షల లోపు రుణాలున్న రైతులకు సంబంధించి 20 వేల కోట్ల రుణాలను రుణమాఫీ చేయడం జరిగిందని, అంతేకాక తాము అధికారంలోకి రాకముందు ఉన్న రైతుబంధును సైతం చెల్లించామని తెలిపారు .వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని, తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత వ్యవసాయ యంత్ర పరికరాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాలో 8 కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను సన్న, చిన్న కారు, మహిళా రైతులకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతున్నదని, తక్కిన వారికి 40 శాతం సబ్సిడీపై వీటిని అందజేస్తున్నామని ఆయన తెలిపారు .రాష్ట్రంలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేసిన జిల్లాలలో నల్గొండ జిల్లా రెండవ జిల్లా అని, సంక్రాంతి సందర్భంగా ఖమ్మం జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ముందుగా వీటిని పంపిణీ చేశారని, అనంతరం నల్గొండలో పంపిణీ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వ హయాంలోనే నాగార్జునసాగర్ మొదలుకొని,భాక్రా నంగల్ వరకు ప్రాజెక్టులను నిర్మించామని, రైతులు ధైర్యంగా ఉండాలని, ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని, తమది రైతు పక్షపాత ప్రభుత్వమని అన్నారు .గతంలో వైఎస్ఆర్ హయాంలో ఉచిత కరెంటు ఇచ్చామని, రైతులు, మహిళల కళ్ళల్లో సంతోషం చూడాలన్నదే తమ ధ్యేయమన్నారు. మహిళలకు ఉచిత బస్సు కింద ఆర్ టి సి కి పదివేల కోట్లను చెల్లించామని , 200 వందల యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు లో భాగంగా 50 లక్షల కుటుంబాలకు 5600 కోట్ల రూపాయల ను ఇవ్వడం జరిగిందని తెలిపారు. నల్గొండ పట్టణంలో ఎస్ఎల్బీసీ వద్ద నిర్మిస్తున్న పెట్రోల్ పంపు ఏప్రిల్ లోపు ప్రారంభిస్తామని, అలాగే 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాలలో ఇవి ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులు వారికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని , ప్రజాభవన్లో ఫిర్యాదు చేసిన వెంటనే సంబంధిత కలెక్టర్ కు వాటిని పంపించి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కాగా సబ్సిడీ యంత్ర పరికరాల పంపిణీలో భాగంగా బ్యాటరీ ఆపరేటర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, సీడ్ కం ఫర్టిలైజర్ యంత్రాలు, పవర్ వీడర్లు,,తదితర పరికరాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు భాషా వికాసంలో వివిధ వైఖరులపై ఎన్ జి కళాశాలలో జాతీయ సదస్సు

నల్గొండ టౌన్ జనవరి 19, ప్రభాత వార్త:



నల్లగొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల, తెలుగు విభాగం ఆధ్వర్యంలో జనవరి 30న"తెలుగు భాషా వికాసం వివిధ వైఖరులు" పై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవి కుమార్, మరో వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణాధికారి డా. డి. మునిస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు, ఇతర తెలుగు తెలుగు అధ్యాపకులతో కలిసి సోమవారం సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. తెలుగు భాషా పరిణామ క్రమం, ప్రాచీన సాహిత్యం నుండి ఆధునిక డిజిటల్ యుగం వరకు భాషలో వచ్చిన మార్పులు, మరియు మారుతున్న సామాజిక పరిస్థితుల్లో తెలుగు భాష ఎదుర్కొంటున్న సవాళ్లను విశ్లేషించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాల నుండి ఆచార్యులు, భాషా వేత్తలు, ప్రముఖ సాహితీవేత్తలు, వివిధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు ఈ సదస్సులో పాల్గొని ప్రధానంగా సాంకేతిక రంగంలో తెలుగు అంటే కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు మరియు కృత్రిమ మేధ యుగంలో తెలుగు భాషా వినియోగం గురించి పత్ర సమర్పణ చేయను న్నారని అన్నారు. తెలుగు నేల మీది వివిధ మాండలికాలు అస్తిత్వం గురించి చర్చిస్తారని తెలిపారు. తెలంగాణ మాండలిక భాషా సౌరభం మరియు సాహిత్య వికాసం, ఆధునిక సాహిత్యంలో వస్తున్న కొత్త ధోరణులు, విమర్శ నాత్మక దృక్పథాలు భాష గురించి పరిశోధనా పత్రాలుంటాయని అన్నారు. మారుతున్న విద్యా విధానంలో తెలుగు బోధనలో అవ లంబించాల్సిన నూతన పద్ధతుల మీద కూడా ప్రముఖ విద్యావేత్తలు మాట్లాడు తారని అన్నారు. తెలుగు భాషాభిమానులు, అధ్యాపకులు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కళాశాల తెలుగు శాఖ కోరుతోంది. సదస్సులో పాల్గొను ప్రతినిధులు తమ పేరు నమోదు చేసుకొని ఈ నెల 29 లోపు పూర్తి పరిశోధనా పత్రాన్ని [illegible]2022[illegible] కు మెయిల్ చేయాలని తెలిపారు. ఆచార్యులకు 1000/, పరిశోధకులకు 500/ నమోదు రుసుము ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 9866977741 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

# రానున్నమున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించేలా ఆర్వోలు, ఏఆర్వోలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ. ప్రభాతవార్త. ప్రతినిధి జనవరి 19** సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నియమించబడిన ఆర్వోలు, ఏఆర్ఓ లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికలకు నియమించబడిన ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం హ్యాండ్ బుక్ ఆధారంతో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చదువుకొని తప్పులు లేకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని చెప్పారు.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే నామినేషన్ల స్వీకరణ నుండి పోలింగ్, కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అన్ని అంశాల పట్ల ముందే సంసిద్ధం కావాలని ఇందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు.ఎట్టి పరి స్థితులలో రీకౌంటింగ్ అన్నది లేకుండా జాగ్రత్తగా ఎన్నికలను నిర్వ హించాలని, నామినేషన్ల మొదలుకొని ఇతర వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు టీ పోల్ లో అప్లోడ్ చేయాలని, అందుకు సంబంధించిన సామాగ్రి నంతటిని సిద్ధం చేసుకోవాలని అన్నారు. బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా పరిశీ లించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా బ్యాలెట్ పేపర్ ముద్రణ, గుర్తుల కేటా యింపు వంటి వాటిని పాటించాలని తెలిపారు. నామినేషన్ల సమయంలో నామినేషన్ ఫామ్ లతో పాటు, ఓటర్ జాబితా, అభ్యర్థికి సంబం ధించిన క్రిమినల్ కేసులు,చెక్ లిస్ట్, డిపాజిట్,వంటి వాటాన్నిటిని సిద్ధం చేసుకోవాలని చెప్పారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థుల డిపాజిట్, ఖర్చుల పరిమితి తదితర వివరాలన్నింటినీ ఆయన ప్రశ్న, జవాబుల ద్వారా ఆర్ఓలు ఏ ఆర్ ఓ ల ద్వారా రాబట్టారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారి జె. శ్రీనివాస్ ,గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.









# నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



**నల్గొండ .ప్రభాతవార్త .ప్రతినిధి జనవరి 19** ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో కొత్తగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ లకు ఉద్దేశించి సోమవారం నుండి ఫిబ్రవరి 28 వరకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీలో జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మొదటి విడత శిక్షణను నల్గొండ, నకిరేకల్ నియోజకవర్గాలలోని మండలాలు, అలాగే తుంగతుర్తి నియోజకవర్గం లోని శాలిగౌరారం మండల సర్పంచ్ లకు 5 రోజులపాటు ఇవ్వనున్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజలు సర్పంచులకు కల్పించిన ఒక గొప్ప అవకాశం అని అన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యలు తీర్చడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచులది కీలకపాత్ర అని అన్నారు. చట్టపరంగా సర్పంచుల హక్కులు, బాధ్యతలు, వివిధ ప్రభుత్వ పథకాల వివరాలు సమగ్రంగా తెలుసుకొని ప్రజలకు సుపరిపాలన అందించాలని నూతన సర్పంచ్ లతో కోరారు. 5 రోజుల శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాలను క్షుణ్ణంగా చర్చించడం జరుగు తుందన్నారు. సర్పంచులు మంచి నడవడికతో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారికి దక్కిన పదవి కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్ డి ఓ అశోక్ రెడ్డి మాట్లాడారు. డిప్యూటీ కమిషనర్ కె. అనిల్ కుమార్, హైదరాబాద్ ట్రైనింగ్ సెంటర్ హెడ్ డి. రాఘవేంద్రరావు, డిపిఓ శంకర్ నాయక్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

# ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 19** శ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు ఈనెల 23 నుండి 30 వరకు జరుగు శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములకు సంబందించిన ఏర్పాట్లపై నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబుతో సమీక్ష నిర్వహించి బ్రహ్మోత్స వములకు సంబందించిన ఏర్పాట్ల వివరములు అడిగి తెలసుకున్నారు. శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని,వారికి ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా తగు ఏర్పాట్లు చేయాలని కార్యనిర్వహణాధికారి, సిబ్బందికి సూచించారు. వాహనాల పార్కింగ్, త్రాగునీటి ఏర్పాటు, ప్రసాదాల తయారీ, పుష్కరిణిలో స్వచ్ఛమైన నీరు, భక్తుల క్యూ లైన్ ల ఏర్పాట్లు, ఘాట్ రోడ్డుపై రైలింగ్ నిర్మాణం,వంటి విషయాలపై సమీక్ష నిర్వహించి అని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామీ అమ్మవార్లను దర్శించుకొని వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్బాబు, దేవాలయ ప్రధానార్చకులు పోతులపాటి రామ లింగేశ్వరశర్మ, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాంసం,చేపల ధరలపై నియంత్రణ చర్యలు చేపట్టాలి

**బీబీనగర్, జనవరి 19 ప్రభాతవార్త**

: ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గొర్రెలు, చేపల పెంపకం పథకాల అమలులో భాగంగా మాంసం, చేపల ధరలపై నియంత్రణ చర్యలతో పాటు ఆరోగ్యకరమైన గొర్రెలు, చేపలనే విక్రయించే విధంగా ప్రభుత్వ అనుమతి తప్పనిసరి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు టైగర్ చారిటబుల్ ట్రస్ట్!! చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఉచితంగా గొర్రెల పంపిణీ, మత్స్యకారుల అభివృద్ధి కోసం ఉచితంగా చేప పిల్లల పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల మార్కెట్లో మాంసం, చేపల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదమని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజాధనంతో ఉచితంగా అందించిన గొర్రెలు, చేపల విత్తనాలను కొందరు లబ్ధిదారులు అధిక ధరలకు విక్రయించడం వల్ల ప్రజాధనం దుర్వినియోగమవుతోందని విమర్శించారు. ఈ పరిస్థితిని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



మాంసం విక్రయానికి ముందు గొర్రెలను పశువైద్య అధికారుల ద్వారా పరిశీలించి ధృవీకరణ పత్రం తప్పనిసరి చేయాలని, చేపల విక్రయానికి ముందు మత్స్యశాఖ అధికారుల అనుమతి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ అనుమతి లేకుండా గొర్రెల వధ, మాంసం, చేపల విక్రయాలను నిషేధించాలని సూచించారు. ఉచిత పథకాల ద్వారా ఉత్పత్తి అయ్యే మాంసం, చేపలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్ణీత తక్కువ ధరలకే విక్రయించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని, జిల్లా స్థాయిలో ధర నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అవసరమైతే ప్రభుత్వం లేదా సహకార సంఘాల ద్వారా తక్కువ ధరలకు ఆరోగ్యకరమైన మాంసం, చేపలను ప్రజలకు అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ టంటం భార్గవ్, నాయకులు ఎండి అక్బర్, సామల మల్లారెడ్డి, అస్గర్ అలి, సహదేవ్, కారింగుల రాకేష్‌గౌడ్, పాల్గొన్నారు.

## అధునాతన వైద్య విద్య శాస్త్ర చికిత్సలో మరో అడుగు ముందుకు

**.బీబీనగర్, జనవరి 19 ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లో ఎయిమ్స్ ఆస్పత్రిలో వైద్య సేవల నాణ్యతను మరింత పెంచే దిశగా మరో కీలక ముందడుగు పడింది. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులు రూ.5.4 కోట్లు వ్యయంతో ఎంబీబీఎస్, పీజీ వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులకు సిమ్యులేషన్ ఆధారిత శిక్షణ అందించడానికి ఆటోమేటెడ్ రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ సిస్టమ్, హైఫిడెలిటీ అడల్ట్!! పేషెంట్ సిమ్యులేటర్‌ను ఐఓసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిడి, సిఎస్ఆర్ బిభూతి ప్రధాన్, ఈడి ఎస్మెచ్, టిఏపిఎస్ఓ ఐఓసిఎల్ పియుష్ మిట్టల్ ఎయిమ్స్ బీబీనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమిత అగర్వాల్‌తో కలసి అధునాతన శాస్త్ర చికిత్స పరికరాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఆటోమేటెడ్ రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ సిస్టమ్‌ను ప్రారంభించామని, దీని ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో శస్త్రచికిత్సలు నిర్వహించే అవకాశం కలుగుతుందన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రోగులకు అధునాతన వైద్యం అందనుందని తెలిపారు. అదేవిధంగా



హైఫిడెలిటీ అడల్ట్!! పేషెంట్ సిమ్యులేటర్ ఏర్పాటు ద్వారా ఎంబీబీఎస్, పీజీ వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులకు సిమ్యులేషన్ ఆధారిత శిక్షణ అందించడంలో కీలకం కానుందని, దీని వల్ల రోగుల భద్రత మెరుగుపడటంతో పాటు, విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్యాలు మరింత బలపడతాయన్నారు. భవిష్యత్తులో ప్రజారోగ్య మౌలిక సదుపాయాల బలోపేతానికి కలిసి పనిచేస్తామని ఐఓసీఎల్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్కిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఎయిమ్స్ బీబీనగర్ సీఎస్ఆర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.కళ్యాణి, సభ్యులు డాక్టర్ ప్రణీత వల్లాల, డాక్టర్ రోహిత్ బాబు, డాక్టర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల గేటుకు తాళం వేసిన మాజీ సర్పంచ్

**..గేటు బయటే విద్యార్థులు.**

**వలిగొండ జనవరి 19 ప్రభాత వార్త:**

మండలంలోని సంగం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గేటుకు తాళం వేసి న తాజా మాజీ సర్పంచ్ కీసరి రాంరెడ్డి. పాఠశాల గేటుకు తాళం వేయడంతో విద్యార్థిని విద్యార్థులు గేటు బయట నిల్చున్నారు. మాజీ సర్పంచ్ కీసరి రాంరెడ్డి వివరణ : గేటుకు తాళం వేసిన సందర్భంగా ఎందుకు తాళం వేసావ్ అని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లో మొత్తం 28 లక్షల రూపాయల తో మౌలిక వసతులను ఏర్పాటు చేశాను. అందులో ఐదు లక్షలు మాత్రమే ప్రభుత్వం నుండి అందాయి. ఇంకా 23



లక్షల రూపాయలు రావాల్సి ఉండగా అప్పుల బాధ తట్టుకోలేక ఇలా పాల్పడడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం మరో 22 లక్షల రూపాయలు ఖర్చు చేశారని ఏ ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుండి రాకపోవడంతో ఉన్న ఊరును విడిచి వెళ్లాలా అప్పుల బాధ నుండి ఎలా తప్పించుకోవాలో తెలియక ఈ విధంగా చేశానని, ప్రభుత్వం వెంటనే స్పందించి నాకు రావలసిన బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని కోరుచున్నాను అని అన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన పాలకవర్గం

**ఆత్మకూరు ( ఎం ) జనవరి 19 ప్రభాతవార్త:**

ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్, ఉప సర్పంచ్ మెట్టు లలిత, వార్డు సభ్యులు ఇంద్రాల అంజయ్య, మక్తల మంగమ్మ, ఇంద్రాల రేణుక బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామపంచాయతీ తీర్మాన లేఖ ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగాబిక్కేరువాగుపై హై లెవల్ వంతెన నిర్మాణం,పారుపల్లి ఎక్స్ రోడ్డునుంచి పోతిరెడ్డిపల్లి మిదిగా రహీంఖాన్‌పేట మార్గంలో బీటీ రోడ్డు నిర్మాణం,గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం,బీసీ కమ్యూనిటీ భవనం నిర్మాణం,సీసీ రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రతిపాదనలపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పనులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగుల ఆనంద్ యాదవ్, జక్కు మల్లారెడ్డి, మెట్టు అంతిరెడ్డి, మంచోజు అమరేంద్ర చారి, కడకంచి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త

## విజేతలకు బహుమతులు అందించిన సర్పంచ్ సత్యనారాయణ

**రామన్నపేట, జనవరి 19 ప్రభాతవార్త :**



సంవత్సరం సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సీజన్4 క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన ప్రథమ ద్వితీయ విజేతలకు సోమవారం సర్పంచ్ గరిక సత్యనారాయణ బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి పొందిన క్రిజ్ హంటర్ టీంకు 25 వేల రూపాయలను, అలాగే ద్వితీయ బహుమతి సాధించిన సేవన్ హిల్స్ టీంకు 15 వేల రూపాయలను సర్పంచ్ సత్యనారాయణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా వెంకటేశం, గొలుసుల ప్రసాద్ ,గండికోట ప్రతాప్ ,మహమ్మద్ అజార్, క్రీడాకారులు వెంకటేష్, నరేష్, మజీద్, బాలు, బిట్టు, విష్ణు ,నవీన్, వంశీ, శివ, బాలాజీ,ఆరిఫ్, చింటూ, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## శివస్వాములకు అన్నప్రసాదం (బిక్ష) ఏర్పాటు చేసిన ఉపసర్పంచ్



**ఆత్మకూరు, జనవరి 19 (ప్రభాతవార్త )**

:ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తిక మాసం,శివదీక్ష సందర్భంలో దీక్ష ధరించిన శివస్వాములకు గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ ప్రత్యేకంగా అన్నప్రసాదం (బిక్ష) ఏర్పాటు చేశారు.ఆలయ ఆవరణలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో దీక్షాధారులందరికీ సాంప్రదాయబద్ధంగా ప్రసాద భోజనం వడ్డించగా, ఉపసర్పంచ్ నరేష్ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా శివస్వాములు ఆయనను ఆశీర్వదిస్తూ, "పరమేశ్వరుని కృపతో ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత రాణింపు కలగాలి" అని దీవించారు.కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్ర చందర్ గౌడ్, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్, గురుశివస్వామి అయోధ్యతో పాటు నరసింహ, శ్రీశైలం, శ్యామ్, విజయ్, ఉపేందర్, సందీప్, సాయి, రాజు, మల్లేష్, విప్లవ్, రవి, సురేష్ తదితర శివస్వాములు పాల్గొన్నారు.స్థానిక భక్తులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, దేవాలయ సంప్రదాయాలను కాపాడుతూ సేవా కార్యక్రమాలు కొనసాగాలని కోరారు.

## అందరి సహకారంతో అభివృద్ధి చేస్తా

**మిర్యాలగూడ, జనవరి 19 ప్రభాతవార్త**

గ్రామస్తులు వార్డు సభ్యులందరి సహకారంతో జప్తివీరప్ప గూడెం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని...గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతానని నూతన సర్పంచ్ అందుగుల వెంకటయ్య అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం తొలి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలో పారిశుధ్యం, పరిశుభ్రత, వాటర్ సరఫరా, పైప్ లైన్ లీకేజీలు, వీధిలైట్లు తదితర సమస్యలపై చర్చ జరిపి



వాటి పరిష్కారం దిశగా ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పేలపోలు శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి వెంకటరమణ, వార్డ్ మెంబర్లు దొంగరి రవి యాదవ్, ఇరగంటి నవీన్, తాలూరి పద్మ, షేక్ జానీ బేగం, దొరపెల్లి స్వప్న, షేక్ గౌస్యబి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను పారిశ్రామికవేత్తలను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మిర్యాలగూడ,జనవరి 19. ప్రభాతవార్త:.**

మహిళల్లో స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి ప్రభుత్వ వారికి అందిస్తున్న వివిధ రకాల వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళా పారిశ్రామికవేత్తలుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. సోమవారం పట్టణంలోని రవీంద్రభారతిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా) ఆధ్వర్యంలో పట్టణ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణన్ మాలెం పాటి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తుల ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పట్టణంలోని అన్ని స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందించడం సంతోషకరమన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబ దిశలో పనిచేసి తమ కుటుంబాలను పోషించుకోవడంతోపాటు పలుగురికి ఉపాధి కల్పించాలన్నారు. వారు ఆర్థికంగా, సామాజికంగా బలపడి సమాజానికి దిక్సూచిగా పనిచేయాలన్నారు. మిర్యాలగూడ పట్టణ సమగ్ర అభివృద్ధిలో



భాగంగా పట్టణంలోని బస్టాండ్ ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో డిజిటల్ బస్టాండ్ గా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బస్టాండ్ ఎదురుగా గల ప్రభుత్వ స్థలంలో మహిళా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడంతో పాటు మహిళల జీవనోపాదులు పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కొరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహాలక్ష్మి ్మ పథకం ద్వారా రాయితీపై గ్యాస్, నూతన రేషన్ కార్డులజారీ, సన్న బియ్యం తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ వెంకన్న, మెప్మా టీఎంసీ బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మామిడాల శ్రీనివాస్ చారి, వెంకటేశ్వర్లు సతీష్, అధికారులు తదితరులున్నారు.

## రైతులయూరియా యాప్ తో రైతులకు ఇక్కట్లు



**మిర్యాలగూడ, జనవరి 19 ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ వ్యవసాయ డివిజన్ పరిధిలో ప్రస్తుత రబీ అవసరాలకు సరిపడా యూరియా లభ్యం కాక రైతులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఖరీఫ్ లో యూరియా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నూతనంగా ప్రవేశపెట్టిన యూరియా యాప్ ద్వారా ప్రస్తుత రబీ సీజన్ లో రైతులు యూరియా కోసం యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్నప్పటికీ నల్గొండ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటి ంచి అమలుచేస్తున్న యూరియా యాప్ వలన బుకింగ్ చేసుకునే 24 గంటలు మాత్రమే యూరియా సంబంధిత రైతులు దిగుమతి చేసుకోవాల్సినప్పటికీ జిల్లా వ్యాప్తంగా రిటైల్ వ్యాపారులు యూరియా యాప్ ను వినియోగించుకోవడంలో అనాసక్త చూపడంతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, మార్క్ఫెడ్ డీలర్ల ద్వారా మాత్రమే సరఫరా అవుతుంది. ప్రస్తుత రబీ సీజన్ లో మిర్యాలగూడ వ్యవసాయ డివిజన్ పరిధిలోని 1.18 లక్షల ఎకరాల సాగుకు 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాక ప్రస్తుతం యూరియా యాప్ ద్వారా 9,500 మెట్రిక్ టన్నుల యూరియాను ఆయా సంఘాల ద్వారా అందించినట్లు అధికారులు చెబుతున్నారు.ు.శాస్త్రవేత్తల సిఫారసు పేరుకు ప్రతి ఎకరానికి రెండున్నర కట్ట యూరియా అవసరం కాక కేవలం రెండుసార్లు కూడా రెండు కట్టల యూరియా ఎకరానికి అందిఇవ్వలేకపోతున్నట్లు పలువురు రైతులు పేర్కొన్నారు. యూరియా యాప్ వినియోగం పై రైతుల్లో సదభిప్రాయం ఉన్నప్పటికీ జిల్లా యూనిట్ గా అమలు చేస్తున్న ఈ పైలట్ ప్రాజెక్టు వల్ల జిల్లాలోని ఇతర ప్రాంతాల రైతులు మిర్యాలగూడ డివిజన్ నుండి యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని తీసుకెళ్లడంతో ఇక్కడ ప్రాంత రైతులకు యూ రియా లభించడం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. . యూరియా కోసం ఇక్కట్లు: రంగనాయక్ త్రిపురారం మండలం లచ్చ తండకు చెందిన రంగనాయక్ మాట్లాడుతూ వారం రోజుల నుండి యూరియా కోసం తిరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు లభించలేదన్నారు. యూరియా యాప్ ద్వారా బుకింగ్ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే యూరియా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## మిర్యాలగూడ వార్త



## ఎంపిడిఓ ఆధ్వర్యంలో సర్పంచులకు ఘనంగా సన్మానం



**మాడుగులపల్లి, జనవరి 19ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన, బాధ్యతలు స్వీకరించిన మండల సర్పంచులకు,స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి. జి వంశిధర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని, ఎస్ వి గార్డెన్ లో శాలువాలతో ఘనంగా సన్మానిచడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచులు తమను తాము పరిచయం చేసుకొంటూ, గ్రామాల నెలకొన్న సమస్యలను, ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసురావడం జరిగింది, ప్రత్యేకించి కొన్ని గ్రామాలలో, గ్రామ పంచాయితీ సిబ్బంది,అవగాహన లేమితో, వారి విధులు వారు నిర్వర్థించ కుండా, రాజకీయ విషయాల లో, పార్టీలకు వత్తాసు పాడుతూ,విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తూ గ్రామ పారిశుధ్యం కుంటూ పడేలా, ప్రాభుత్వాన్ని, సర్పంచులను, అధికారులను అబాసుపాలు చేసేలా వ్యవహారిస్తున్నారని,రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన సిబ్బంది, సర్పంచులను ఇబ్బందులు పెడుతూ, గ్రామాభివృద్ధికి అడ్డు పడటం సరైనది కాదని, చివరకు సర్పంచుల పై ఆరోపణలు చేస్తూ ధర్నాలు నిర్వహించే పరిస్థితి కీ వచ్చారాని.ఈ సమస్యలపై అధికారులు పరిష్కారం చూపలని,మల్టీ పర్పస్ వర్కర్ల విధి, విధానలపై,వారు చేయాల్సిన పనులపై, సమయ పాలనపై,స్పష్టత ఇవ్వాలని కోరారు. కార్యక్రమం లో,సర్పంచులు, ఎంపిఓ సంగీత, ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఏ ఈ సౌమ్య, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తదితరులున్నారు.

## నాణ్యమైన ఆహారం అందించాలి సర్పంచ్ బెజ్జం సాయి



**మిర్యాలగూడ, జనవరి 19 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారపదార్థాలు అందించాలని దామరచర్ల మండలం దిలావర్పూర్ గ్రామ సర్పంచ్ బెజ్జం సాయి అన్నారు. సోమవారం గ్రామ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తిన్నారు. అనంతరం పాఠశాల వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం ఉచిత మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నదని, విద్యార్థులు తల్లి దండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల బాద్యులు మెనూ సక్రమంగా అమలుచేయడంతో పాటు మెరుగైన బోధనలు సాగించాలని సూచించారు.

## ఉపాధి, ఉత్పత్తిని పెంచడమే లక్ష్యం

**మాడుగులపల్లి, జనవరి 19ప్రభాతవార్త**



జాతీయ పశు సంవర్ధక మిషన్, ఎన్ఎల్ఎం (నేషనల్ లైవ్ స్టాక్ మిషన్) ఇది ఫౌల్ట్రీ, గొర్రెలు, మేకలు, పందుల పెంపకం రంగాలలో, ఉపాధి, ఉత్పత్తిని పెంచటకు, బ్రిడ్ అభివృద్ధి, ఫీడ్ ఫౌడర్ అభివృద్ధి లక్ష ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే ఈ, ఎన్ఎల్ఎం పథకమని, దీనిలో ముఖ్యంగా, ఉపాధి కల్పన, ఉత్పత్తి పెరుగుదల, బ్రీడ్ అభివృద్ధి, ఫీడ్, ఫౌడర్ అభివృద్ధి, సాంకేతిక శిక్షణ వంటి అంశాలలో, కేంద్ర పాడి పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్ననందున, మండలంలోని ఇందుగుల గ్రామంలో, రైతు మంత్రాల వెంకట్ రెడ్డి కీ చెందిన గోట్ ఫామ్ ను, పశు సంవర్ధక శాఖ అధికారి రవి ఇస్త్రాని. ఎన్ ఎల్ ఎం అదనపు అధికారి అనిల్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్ రెడ్డి,రైతు మంత్రాల వెంకట్ రెడ్డి, కీ పలు, సలహాలు, సూచనలు చేశారు. వారి వెంట మండల పశు వైద్యధికారి వినయ్ కుమార్.మంత్రాల కవిత, పశు వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు లకు సన్మానం



**మాడుగులపల్లి, జనవరి 19ప్రభాతవార్త**

ఇటీవల స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గెలుపొంది బాధ్యతలు చేపట్టిన కల్వలపాలెం సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు లను, సోమవారం మండల కేంద్రం లోని ఎస్ వి గార్డెన్ నందు, శాలువాతో సన్మానించిన, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంశిధర్.ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ, ప్రజలు నాకు ఇచ్చిన ఈ అవకాశన్ని సద్వినియోగించుకొని, గ్రామ అభివృద్ధి కీ, పేదలకు, నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని మాట్లాడారు.వారి వెంట,ఎంపిఓ సంగీత, హోసింగ్ ఏ ఈ సౌమ్య కార్యదర్శి వణాకర్ తదితరులున్నారు.

# కెసిఆర్‌ను, కేటీఆర్‌ను తిట్టడమే ముఖ్యమంత్రి రేవంత్ ఎజెండా

## హుజూర్ నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ సమన్వయకర్త నరసింహారెడ్డి



**నేరేడుచర్ల జనవరి 19 ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రజా సమస్యలను ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ను తిట్టడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎజెండాగా పెట్టుకున్నారని బిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఒంటెద్దు నరసింహా రెడ్డి విమర్శించారు, సోమవారం ఆయన నేరేడుచర్ల లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం సర్కార్ కాదని సర్కస్ కంపెనీ అని ఎద్దేవా చేశారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బి ఆర్ఎస్ దిమ్మెలు కులగొట్టాలని పిలుపు నిచ్చారని దమ్ముంటే కూలగొట్టాలని సవాల్ విసిరారు, బి ఆర్ఎస్ పార్టీ గద్దెలలో లేదని తెలంగాణ ప్రజల గుండెలలో ఉందని అన్నారు, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారకమాల రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించగా ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి బి ఆర్ఎస్, కెసిఆర్ ను బొందపెట్టి తెలుగుదేశం పార్టీకి పూర్వ విభాగం తేవాలని ఖమ్మం సభలో పిలుపు నిచ్చారని కానీ కాంగ్రెస్ పార్టీని బొందపెట్టిన అప్పుడే ఎన్టీఆర్ ఆత్మకు శాంతి చేకూరుతుందని పేర్కొన్నారు, ముఖ్యమంత్రి వ్యాఖ్య లపై రాహుల్ గాంధీ మంత్రులు ఉత్తం,బట్టి, జానా రెడ్డిలు స్పందించాలని అన్నారు, ఎర్ర జెండా త్యాగాలు, కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన ఉద్యమాల గురించి తెలియని రేవంత్ రెడ్డిని సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సభకు ఆహ్వానించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు, మంత్రులు దోచుకున్న డబ్బును పంచుకోవడం కోసమే కీచులాడు కుంటున్నారని విమర్శించారు, మంత్రులకు తెలవకుండానే జీవోలు విడుదలవు తున్నాయని ఆరోపించారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగలు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా, రాత్రి సమయంలో తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ సానుభూతిపరుడుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు, ఎన్నికల సమయంలో 4000 పెన్షన్, ప్రతి మహిళకు 2500 పెన్షన్ తదితర 6 గ్యారంటీల పథకాలను వాగ్దానాలను హామీలన్నీ తుంగలో తొక్కి కాల యాపన చేస్తున్నారని అన్నారు, ముఖ్య మంత్రి ప్రగల్భాలు పలకకుండా తెలంగాణ ప్రయోజనాల కోసం పాటుపడాలని పిలుపు నిచ్చారు, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడాలని అన్నారు, ముఖ్యమంత్రి ప్రధానమంత్రి మోడీకి దాసోహం అని విమర్శించారు, హుజూర్నగర్ నియోజకవర్గంలోని హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలో బి ఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని భీమా వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు,పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమామల జయబాబు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్, ఇంజమూరి రాములు, జెట్టి వెంకన్న, చిట్యాల శీను, వినాయకరావు, తుమ్మలూరి సైదిరెడ్డి, రామ్ రెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ, మర్రు శ్రీనివాసరావు, వెంకన్న, జంపాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్‌ను మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 19, ప్రభాత వార్త :** అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరి గ్యారెంటీలను అమలు చేయలేని మోస పూరిత కాంగ్రెస్ పార్టీ ని ఓడించి బుద్ధి చెప్పాలని బి ఆర్ ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సమ న్వయ కర్త ఒంటెద్దు నరసిం హారెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అధికారం లోకి రావడానికి మోసపూరితమైన హామీలను ఇచ్చి అమలు చేయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ పార్టీ నాయకులను నిల దీయాలని కోరారు. హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీ లలో కౌన్సిలర్స్ స్థానాలనుతో పాటు చైర్మన్ పదవులను సాధిస్తామని ఆయన అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాటల గారడీతో ప్రజలను అభివృద్ధి జరుగుతుందని మభ్యపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారే తప్ప పనులు మొదలు కాలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఇదిగో అదిగో పేదలకు ఇండ్లు ఇస్తాం అంటూ చెబుతున్నారే కానీ ఏ ఒక్క పేదవాడికి ఇంతవరకు సొంత ఇల్లు కట్టించి ఇవ్వలేదని విమ ర్శించారు. బిఆర్ఎస్ పాలనలో మంజూరైన అనేక పథకాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తూ తమ గొప్పలు గా చెప్పుకోవడం మానుకోవాలని హితవు పలికారు. నేరేడుచర్ల హుజూర్ నగర్ ఓటర్లు ము న్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి పట్ట ణాలను అభివృద్ధి చేసే టిఆర్ఎస్ నాయకులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కుల నాగేశ్వర రావు, కే ఎల్ ఎన్ రెడ్డి, బెల్లం కొండ అమర్, పచ్చిపాల ఉపేంద ర్, రహీమా బేగం, అంజి యాద వ్, కస్తాల రామకృష్ణ, వీరమల్ల సుందర య్య, ఆల్వాల నరేష్, రాగి రాజశేఖర్, నరసింహారావు కృష్ణవేణి తదితర నాయకులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల జనవరి 19 ప్రభాతవార్త** మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరో పించారు, ఆయన సోమవారం నేరేడుచర్ల లోని బీసీ కార్యాలయం లో మాట్లా డుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 రిజర్వేషన్ కల్పిస్తామని మాట ఇచ్చి ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కేవలం 17 శాతం మాత్రమే కేటాయించగాబీసీల చైతన్య వల్ల బీసీ ఉద్యమాల ఫలితం వల్ల రాష్ట్రంలో 50 స్థానాలు బీసీలు గెలుచుకోగలిగారని తమ పార్టీ తరఫున 42 బీసీలకు స్థానాలు కేటాయిస్తామని చెప్పి కూడా కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని, మళ్లీ ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించకుండా మళ్లీ బీసీలను మోసం చేసిందని మున్సిపాలిటీలో సగం స్థానాలను బీసీలకు కేటాయించాల్సి ఉండగా నాలుగోవంతు స్థానాలు కూడా దక్కలేదని వివరించారు, రాష్ట్రవ్యాప్తగా 121 మున్సిపాలిటీలోనూ, 2704 కౌన్సిలర్లు మరియు కార్పొరేటర్ లలో బీసీలకు 42 శాతం వాటా దక్కాల్సి ఉండగా కేవలం 31 శాతం మాత్రమే వాటా దక్కిందని దీని వల్ల బీసీలు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు, రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల వారికి సమానంగా అందించాలని ఈ విషయమై బీసీలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# విశేష అలంకరణలో విశ్వేశ్వరుడు

**నేరేడుచర్ల జనవరి 19 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో సోమవారం విశేష అలంకరణలు విశ్వేశ్వరుడు దర్శనమిచ్చారు, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు చేసి పూలతో పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు, సోమవారం విశేష అలం కరణలో దర్శనమిచ్చిన విశ్వేశ్వరుని అధిక సంఖ్యలో భక్తులు దర్శించు కున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు






# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**నేరేడుచర్ల జనవరి 19 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి డిమాండ్ చేశారు, సోమవారం నేరేడుచర్ల లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలి వద్ద కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 27 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడంతోకార్మికులకు తీవ్ర నష్టం జరుగు తున్నదని కార్మికులకు తీవ్ర పని భారం పెరుగుతుందని కార్మికులకు ఉన్న హక్కులు కాలరాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు, కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కొత్తగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కో డోలు రద్దు అయ్యే వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ ర్యాలీలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ గుంజా రవీందర్ సత్తార్ మట్టయ్య కారంగుల సత్యం ఎర్ర కాజవల్లి నరేష్ శ్రీను ఆటో యూనియన్ చందమల్ల వెంకన్న చంచల వెంకన్న రాజు కామేశ్వర్ శ్రీను మున్సిపల్ వర్కర్స్ ఏడుకొండలు బాబు కరుణ సైదమ్మ కార్మికులు పాల్గొన్నారు

# ఘనంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక ములు

**మేళ్ళచెరువు జనవరి 19 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీసమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సంధర్భముగా శ్రీస్వయంభూ శివలింగము నకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషే కములు, మహాలింగార్చన, పుష్పా ర్చన, హారతులు, గోమాతకు ప్రత్యేకపూజలు, నందీశ్వరునికి అభిషేకములు, దైవ నామ స్మరణ భజనలు, అన్న ప్రసాదవితరణ, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశశర్మ, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మైనారిటీ గురుకులంలో అడ్మిషన్ల ప్రారంభ కార్యక్రమం....

**హుజూర్‌నగర్ టౌన్, జనవరి 19, ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పట్టణం లోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో 2026 2027 విద్యా సంవత్స రానికి సంబంధించి న అడ్మిషన్ల ప్రారం భ కార్యక్రమం సోమవారం పాఠ శాల హెచ్ఎం ఎస్ కే రెహానా, పలువురు ముస్లిం మత పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేరడానికి కావలసి న దరఖాస్తు ప్రక్రియను ప్రభుత్వం త్వం కల్పిస్తున్న ఉచిత విద్య, చక్కని, నాణ్యమైన వసతుల గురించి ప్రిన్సిపల్ రెహానా బేగం వివరించారు.ఈ కార్యక్రమంలో రహీమ్ మోలానా, నైమతుల్లా, షేక్ అక్బర్ మోలానా, షేక్ మహ మ్మద్ మోలానా, షేక్ మోలానా షా పాఠశాల ఉపాధ్యాయ బృం దం, సిబ్బంది, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు....



# వి బి జీ రామ్ జీ గ్రామీణ పేదలకు నష్టం

ఎ రాజాపేట జనవరి 19 ప్రభాతవా

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంట్ లో ఎలాంటి చర్చలు లేకుండానే ఏకపక్షంగా రద్దు చేసి, దాని స్థానంలో ముందుకు తెచ్చిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం రాబోయే కాలంలో ఒక సంక్షేమ పథకంగా మారి క్రమ క్రమంగా రద్దు చేయడానికి దారితీస్తుందని, అదే విధంగా కార్మిక వర్గం సుధీర్ఘ కాలం పోరాడి అనేక ఆటుపోట్లను, త్యాగాలకు గురై సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చి ఏప్రిల్ నుండి అమలుకు పూనుకుంటుందని, కార్మిక వర్గానికి కొంత మేరకు ఆసరాగా ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేయడమంటే కార్మికుల శ్రమను చట్టబద్ధంగా నే దోచుకోవడానికి మోడీ బీ జే పీ ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని యాజమాన్యాలకు యిస్తుందని అఖిల భారత రైతు. కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాలభిక్షపతి, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్ధన్ లు అన్నారు. సోమవారం నాడు రాజా పేట తహశీల్దార్ కార్యాలయం ముందు నాలుగు లేబర్ కోడ్ లను, విత్తన, విద్యుత్, వి బి జీ రామ్ జీ బిల్లులను



రద్దు చేయాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏ ఐ కే ఎం ఎస్, ఐ ఎఫ్ టి యు ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ కు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, బీ సీ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్ లు మాట్లాడుతూ, లక్షలాది మందికి పనులను కల్పించి ఆర్దికంగా ఆదుకుంటున్న ఉపాధి హామీ పథకాన్ని(కరువు పని)రద్దుచేసి వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని తేవడం, ఇప్పటివరకు 90 శాతం బరిస్తున్న కేంద్రం 60 శాతానికి తగ్గించుకొని ,రాష్ట్రాలకు 40 శాతం ఆర్థిక భారాన్ని మోపడం రాను రాను ఉపాధి కరువు పనిని మోడీ ప్రభుత్వం రద్దుచేయడానికి పథకం వేసుకుందని ఆరోపించారు. ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్ లు మాట్లాడుతూ, విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు లు రైతాంగానికి తీవ్ర నష్టాన్ని తెస్తాయని, విత్తనాలు ఎంచుకుని, ఏ భూమిలో ఏ విత్తనం వేయాలో నిర్ణయించుకునే హక్కు రైతు కు లేకుండా చేసేదే విత్తన బిల్లు ఉద్దేశ్యం అని అన్నారును విద్యుత్ సవరణ బిల్లు వలన మోటార్ లకు మీటర్ లను బిగించి అధిక విద్యుత్ చార్జీలు వేస్తారని, సెల్ లో రీఛార్జ్ ఉంటేనే ఫోన్ పనిచేసినట్లుగా, స్లాబ్ కు గింత రేటని నిర్ణయిస్తారని ఉచిత విద్యుత్ అనేది లేకుండా చేయడమే మోడీ బీ జే పీ లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు బర్మ బాబు, చిర బోయిన కొమురయ్య, గడ్డం మంకయ్య, యెర్ర మల్లేష్, కొంగర సాయిరాం, గడ్డం యాదగిరి, బరిగే రాములు, దొంతి భిక్షపతి, దొంతి పుషమ్మ, దొంతి చిన్న పుషమ్మ, గజరాజు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. తహసిల్దార్ ప్రదీప్ కు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందజేయనున్నట్లు చెప్పారు

# సింగారం సర్పంచ్ ని సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు..

రాజాపేట జనవరి 19 ప్రభాతవార్త

రాజపేట మండలం సింగారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసి అత్యధిక మెజార్టీతో మహిళ సర్పంచ్ గా గెలుపొందిన పద్మశాలి కులానికి చెందిన కొండ ప్రమీల పండరి ని సోమవారం స్వగృహం లో రఘునాధపుర గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు రఘునాధపురం తాజా మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ లు సర్పంచ్ కొండ ప్రమీల పాండరి ని మర్యాదపూర్వకంగా కలిసి చేనేత శాలువాతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామల భాస్కర్



మాట్లాడుతూ రాజపేట మండలం లో మన పద్మశాలీలు సర్పంచులుగా పోటీ చేసినప్పటికీ అందులో ఏకైక పద్మశాలి సర్పంచ్ మహిళా సర్పంచ్ గా రాజపేట మండలం సింగారం గ్రామ సర్పంచ్ గా కొండ ప్రమీల పాండరి గెలుపొందడం చాలా సంతోషమన్నారు. పద్మశాలీలు భవిష్యత్తులో రాబోయే ఎన్నికల్లో ముందుండి పోటీ చేసి మున్సిపాలిటీ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో ప్రజా ప్రతినిధులుగా గెలిచి మన పద్మశాలి బలగం మన పద్మశాలీల ఐక్యత చాటాలని ఈ సందర్భంగా భాస్కర్ రాష్ట్ర పద్మశాలి కుల బంధువులకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ కొండ ప్రమీల పండరి మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలందరికీ గ్రామ పెద్దలకి ప్రజాప్రతినిధులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు సింగారం గ్రామ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీల తెలిపారు

## వెంచర్ పై పిర్యాదు.... ప్రశ్నిస్తే బెదిరింపులు..



రాజాపేట, జనవరి 19 ప్రభాతవా

నక్ష బాటను ప్రభుత్వ అధికారులు గుర్తించినప్పటికీ వెంచర్ దారులు రైతులకు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, ప్రశ్నించే వారిని ఇబ్బందులు పెడుతున్నారని రైతులు సోమవారం కలెక్టర్, డి టీ సీ పీ అధికారులకు గ్రీవెన్స్ లో పిర్యాదు చేశారు. రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని 141, 142సర్వే నంబర్ లో యూ ఎస్ఎం మైసిటీ ఓ ప్రైవేట్ వెంచర్ 250 ఎకరాలలో వెంచర్ చేశారు. నక్షబాట కబ్జాకు గురైందని గ్రామస్తులు ఇచ్చిన కంప్లైంట్ మేరకు ప్రభుత్వ అధికారులు గతంలో సర్వే చేపట్టారు. నక్ష బాటని గుర్తించారు. రెండు రోజుల్లో వెంచర్ యాజమాన్యులు గ్రామస్తులకు బాటను పునరుద్ధరించి అందుబాటులోకి తేవాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామస్తులకు బాటను ఏర్పాటు చేస్తుందన్నారు. అయినప్పటి వెంచర్ నిర్వహకులు ఇప్పటివరకు రైతులను, ప్లాట్ కొనుగోలు దారులను మోసం చేస్తూ, తాటి చెట్లు కొట్టివేస్తూ బాట ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని పిర్యాదు లో పేర్కొన్నారు. వెంచర్ అనుమతులపై విచారణ చేయాలని కోరారు. తహసిల్దార్ విచారణ చేయాలని జిల్లా అధికారులు ఆదేశించినట్టు రైతులు తెలిపారు

## వంగపల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం



మోటకొండూర్, జనవరి 19, ప్రభాత వార్త:

బోగారం లక్ష్మి మృతి చెందగా సోమవారం వారి కుటుంబ సభ్యులకు వంగపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యం లో 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన మల్లేష్ యాదవ్, ఎగ్గిడి వెంకటయ్య, బుగ్గ సిద్ధులు, జివిలికపల్లి వెంకటేష్, అనంతుల నవీన్ రెడ్డి, జంపాల నాగ చందర్, వంగపల్లి స్వామి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో రోడ్డు కిరువైపులా మట్టి

రాజాపేట, జనవరి 19 ప్రభాతవార్త

రాజాపేట మండలం కుర్రారం గ్రామం రోడ్డు తెరువైపులా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మట్టి కోసే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు సర్పంచ్ బొడ్డు భాస్కర్ ఉపసర్పంచి రావికొండల్ రెడ్డి వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు చెప్పారు.




## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు



తుర్కపల్లి జనవరి 19 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు . సోమవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 4 వ తేదీన నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల అండర్ 14 విభాగంలో ఖో ఖో పోటీల సెలక్షన్లు నిర్వహించినట్లు తెలిపారు .అందులో భాగంగా తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు బి. బిందు, ఎం ఈశ్వర్ ,ఏ శివకుమార్ , లు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 19, 20 21 తేదీల్లో మహబూబ్నగర్ జిల్లాలోని నారాయణపేట మినీ స్టేడియంలో జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం వినోదారాణి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. రాబోవు రోజుల్లో మంచి ప్రతిభ సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు

## బిఆర్ఎస్ నేతను పరామర్శించిన ప్రవీణ్ కుమార్

రాజాపేట, జనవరి 19 ప్రభాతవార్త

కాలీన గాయాలతో బాధపడుతున్న బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ సోమవారం రాజపేటలో ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద ఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకొని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేశం, బిఆర్ఎస్ నేతలు జూకంటి జానకి రాములు, దగ్గుల విష్ణు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భక్త మార్కండేయ జయంతి, కరపత్రాలను ఆవిష్కర ణ

రాజాపేట, జనవరి 19 ప్రభాతవా



మండల కేంద్రమైన రాజపేట పరిధిలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయ ఆవరణలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు, ఆడేపు లక్ష్మీనారాయణ, యాదాద్రి పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు శ్రీశైలంల ఆధ్వర్యంలో సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు, ఈ నెల 21వ తేదీన బుధవారం రోజున శ్రీ భక్త మార్కండేయ జయంతినీ పురస్కరించుకొని నిర్వహించవలసిన కార్యక్రమాలను వివరించారు. గణపతి పూజ, లింగాభిషేకం, పద్మశాలి జెండా ఆవిష్కరణ, స్వామి వారి జయంతి, అన్నదాన కార్యక్రమం , సాయంత్రం స్వామివారి పల్లకి సేవ, ఈ కార్యక్రమంలో ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో రాజపేట పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడేపు రాజు, బిర్రు బాలకిషన్, సంయుక్త కార్యదర్శి బల్ల కృష్ణమూర్తి, డైరెక్టర్లు స్వర్గం బాలకిషన్, చుంచు నారాయణ, పొట్టబతిని వెంకటేశం, ఆడేపు రామకిష్టయ్య, పొట్టబతినీ నరేందర్, సకి నాల ఉపేందర్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు,

# తిరుమలగిరి మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

## మున్సిపాలిటీలో 15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.

**తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీలకు 15 కోట్ల నిధులతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని 15 వార్డులలో నగర అభివృద్ధి నిధులతో 6 కోట్లతో సిసి రోడ్లకు మరియు మూడు కోట్లతో సిసి డ్రైన్లకు మరియు ఆరు కోట్లతో తిరుమలగిరి మున్సిపాలిటీ పిల్లిగుండ్ల కారు నుండి మాలిపురం చెరువు వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఆయన చెప్పారు అందరి సహకారంతో మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేద్దామని ఆయన అన్నారు త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను కౌన్సిలర్లుగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగర ఏసి కాంగ్రెస్ సత్తా ఏందో చూపించాలని ఆయన అన్నారు 15 వార్డులకు



15 వార్డులు కాంగ్రెస్సే గెలవాలని ఆయన చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అలాంటి ప్రభుత్వానికి అందరూ సహకారం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ సూర్యాపేట జిల్లా టిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య మున్సిపల్ కమిషనర్ మున్వర్అలీ డి ఈఈ రమాదేవి ఏఈ అనిల్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్ జిల్లా నాయకులు సుంకర జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాణాధ్యక్షులు జుమ్మిలాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్ గంట బిక్షం రెడ్డి యాదగిరి కందుకూరి లక్ష్మయ్య పత్తి పురం సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పత్రిక వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ, తహసీల్దార్

**జాజిరెడ్డిగూడెం, జనవరి 19 (ప్రభాత వార్త):**

ప్రపంచ నలుమూలల జరిగే విషయాలు, విశేషాలు, విజ్ఞాన అంశాలు, అద్భుతాలను గత మూడు దశాబ్దాలుగా అశేష ప్రజానీకానికి చేరవేస్తూ, మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ఒరవడితో పాఠకులకు నాణ్యమైన వార్తలను అందిస్తున్న జాతీయ పత్రిక యాజమాన్యం నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షల సందర్భంగా విడుదల చేసిన వార్త క్యాలెండర్‌ను నాగారం సీఐ నాగేశ్వర్ రావు అర్వపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆవిష్కరించారు.



అదే విధంగా అర్వపల్లి తహసీల్దార్ శ్రీకాంత్ తమ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు, ఆర్ఐ వెంకటరెడ్డి, ప్రసన్న, శ్రీను, అన్వర్, జహంగీర్, శంకర్ నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మున్సిపాలిటీని కాంగ్రెస్ కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి

**.తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త.**

త్వరలో జరగబోయే తిరుమలగిరి మున్సిపాలిటీలో 15 వార్డులకు 15 కాంగ్రెస్ కౌన్సిలర్లే గెలుపు ఖాయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు సోమవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మున్సిపల్ ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జరగబోయే తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికలలో 15 వార్డులలో 15 కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్లు గెలిపించుకోవాలని అన్నారు కొత్త పాత తేడా లేకుండా అందరితో కలుపుకొని పోవాలని ఆయన సూచించారు వార్డులలో పోటీ చేసేవారు వారి వారి వార్డుల ఇన్చార్జి లకు వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు ఏది ఏమైనా తిరుమలగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు 15 కు 15



గెలుపే లక్ష ్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ నెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ గంట బిక్షం రెడ్డి కందుకూరి నాగార్జున గుడిపాటి సైదులు మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ కందుకూరి అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 18 (ప్రభాత వార్త)**



:మండలంలోని తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్‌లో 2010-2011 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చైతన్య, రాణి, పద్మజ, రమేష్, వసీఉల్లా, వెంకట్ రెడ్డి, కొమిరెల్లి, శ్రీనివాస్ రవి, ఎంఎన్ఓ, ప్రధానోపాధ్యాయులు కుంభం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే పూర్వ విద్యార్థులు దూడల లింగస్వామి, వడకాల శ్రీనాథ్, తిమ్మిడి ప్రవీణ్, మాంద్ర గోవర్ధన్, నాగెల్లి సందీప్, కృపాకర్, హరీష్, నాగరాజు, దుర్గ, జ్యోతి, స్వప్న, చంద్రకళ తదితరులు పాల్గొని తమ విద్యాభ్యాస కాలపు మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.

## ప్రతీ గ్రామంలో పచ్చదనం కోసం నర్సరీల ఏర్పాటు



**తుంగతుర్తి. జనవరి 19. జనవరి 18 (ప్రభాత వార్త)**

ప్రతి సంవత్సరం గ్రామాల్లో ప్రభుత్వం హరితహారం చేపడుతోంద నిఅన్నారు.ఇందులో భాగంగా సోమవారం.గ్రామపంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కల పెంపకానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలకు పని కల్పిస్తూ నర్సరీ పనులను వేగవంతం చేశారు. మండల పరిధిలోని రావులపల్లి . వెంపటిగ్రామాలలో సర్పంచులు చింతకుంట్ల మనోజ్ . తప్పెట్ల ఎల్లయ్య.నర్సరీల ఏర్పాటుకు ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి కార్యదర్శి జగదీష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త



## వెలిశాలలో కంపచెట్లు తొలగింపు

**తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామపంచాయతీలో సర్పంచ్ శ్రీమతి కుంభం మంజుల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లు మరియు పిచ్చి మొక్కల జెసిపి తో తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు ఆ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి పిచ్చి మొక్కలు కంపచెట్లు ఉండవద్దని రోడ్లు నీటిగా ఉండేలా ప్రతి ఒక్కరు సహాయ సహకారం అందించాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి భీమ్లా పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహ




**మద్దిరాల/ జనవరి 19: ప్రభాతవార్త:**

అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా మండల పరిధిలోని పోలుమళ్ళ గ్రామ జిల్లా పరిషత్ పాటశాల నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించరు దీనిలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై పెయింటింగ్ పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి రోడ్డు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, మద్దిరాల ఎస్ఐ వీరన్న మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, విద్యార్థులు సామాజిక అంశాల పట్ల, రోడ్డు నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండి భవిష్యత్తులో నియమాలు పాటించేలా విద్యార్థి దశనుండి అలవాటు చేసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు తెలపాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉన్నదని కోరారు. బహుమతులుగా తల్లిదండ్రులకు హెల్మెట్ అందించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని కష్టపడి చదువుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు కాసర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## స్ఫూర్తి సంఘం ఆధ్వర్యంలో కుటుంబానికి ఆర్థిక సాయం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 18 (ప్రభాతవార్త):**



బొల్లంపల్లి గ్రామానికి చెందిన కోనేటి సత్తయ్య ఇటీవల మృతి చెందడంతో మున్నూరు కాపు స్ఫూర్తి సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10,000ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ అవసర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే సంఘ లక్ష ్యమని తెలిపారు. గతంలో కూడా స్ఫూర్తి సంఘం తరఫున అనేక కుటుంబాలకు సహాయ సహకారాలు అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సోమయ్య, రాంబాబు, రాజేందర్, మాణిక్యం, వెంకట్, మల్లేష్, సుధాకర్, గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి వెలుగు ఇల్లాలే అనే సామెతని రుజువు చేయడానికి రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 19**

నియోజకవర్గంలోని నాగార్జునసాగర్ పట్టణ కేంద్రంలో నందికొండ మున్సిపాలిటీ మహిళ స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కుందూరు జయవీర్ మాట్లాడుతూ ఇంటికి వెలుగు ఇల్లాలే అనే సామెతని రుజువు చేయడానికి రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం ఎందరో మహిళా మణులను.. కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో వడ్డీ లేని రుణాలను ఇస్తూ మహిళలను ముందుకు. తీసుకురావాలని వాళ్ళ అభివృద్ధికి అనువణువునా కృషి చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,మహిళా సంఘం సభ్యులు, లబ్ధిదారులు, మండల పరిషత్ అధికారులు, రెవెన్యూ అధికారులు,



కాంగ్రెస్ నాయకులు మండల నాయకులతో కలిసి వడ్డీ లేని రుణాలు చెక్కులు పంపిణీ, ఇందిరమ్మ చీరలు... జయవీర్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ చింత వేణు..మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ పెద్దావూర ఎమ్మార్వో శ్రీదేవి.. ఆర్ ఐ శ్రీనివాసరెడ్డి. రాజా ప్రసాద్... రాంబాబు బిన్నీ రఘువీర్. వీర్ర రామకృష్ణ. విక్రమ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చౌటుప్పల్ వార్త

## నూతన సర్పంచులు గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలి



**చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త.**

నూతన సర్పంచులు గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ లు తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు సుర్వి మల్లేష్ గౌడ్, సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి, అన్యాలపు నరేష్ ముదిరాజ్, కాకి శ్రీలత సుందర్, గుండెబోయిన శిరీష ఇస్తారు యాదవ్ తదితరులతో పాటు ఉప సర్పంచ్ లు సుర్కంటి శ్రీధర్ రెడ్డి, కందగట్ల సురేందర్ రెడ్డి, బోయిని లింగస్వామి, కరంటోతు నరసింహ లను అభినందిస్తూ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి, నిరంజన్ గౌడ్ లు మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులుగా గెలవడం గొప్ప విషయమన్నారు. సర్పంచులు, ఉపసర్పంచులు తమకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, పార్టీ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు రిక్కల భాస్కర్ రెడ్డి, ఆల్మాస్ పేట కృష్ణ, యాట యోగానందం, బోరం ప్రకాష్ రెడ్డి, తాడూరి పరమేష్, చిన్నం బాలరాజు, పబ్బతి వెంకటయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంలో భాగంగా సోమవారం చౌటుప్పల్ పట్టణంలోని బి ఆర్ కె ఫంక్షన్ హాల్ లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండలంలోని 1042 స్వయం సహాయక సంఘాలకు రూ. 34.53 కోట్ల విలువైన చెక్కులను మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 591 మహిళా సంఘాలకు రూ.1,28,11,337 లు, 451 సంఘాలకు రూ 33.25 కోట్లు వివిధ పథకాల ద్వారా పలు బ్యాంకుల నుండి రుణాలు



మంజూరు చేయడం జరిగిందని,మహిళలు ఋణాలు తీసుకొని స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ సప్పిడి సంజీవరెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్వో డి అంజయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, టిఎంసి కవిత, ఆర్పీలు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు కాలం చెల్లింది

**మిర్యాలగూడ, జనవరి 19 ప్రభాతవార్త.**

మిర్యాలగూడలో మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియ సక్రమంగా నిర్వహించకుండా అధికార పార్టీ తమకు అనుకూలంగా మార్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నేత నల్లమోతు సిద్దార్థ ఆరోపించారు. సోమవారం స్థానికంగా సిద్ధార్థ మాట్లాడుతూ మిర్యాలగూడ రాజకీయాల నుంచి ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలనే దుర్మార్గపు ఆలోచనలతో పథకం ప్రకారం రిజర్వేషన్లు రూపొందించారని ఆరోపించారు. ఒక వర్గం పై మీకున్న కక్షను రిజర్వేషన్ల రూపంలో చూపిస్తారా అని ప్రశ్నించారు.జనాభా లెక్కలకు, ఓటర్ల జాబితాకు పొంతన లేకపోవడం సిగ్గు చేటన్నారు. ఒక వార్డులో జనాభా 1550 ఉంటే ఓటర్ల సంఖ్య 1814గా, మరొక వార్డులో 1809 జనాభా ఉంటే, ఓటర్ల సంఖ్య 2019గా, మరొక వార్డులో 1233 జనాభా ఉంటే ఓటర్ల సంఖ్య 1721గా, ఇంకొక వార్డులో 1570 జనాభా ఉంటే ఓటర్ల సంఖ్య 2066గా చూపించారని ఆరోపించారు. అధికార అండతో అన్ని గందరగోళాలు సృష్టించినా, వాటిన్నింటిని చిత్తు చేసే ప్రణాళికలు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు



భాస్కర్ రావు వద్ద సిద్ధంగా ఉన్నాయన్నారు. పట్టణ ప్రజలు అమాయకులని అనుకోవద్దని, తప్పుడు రిజర్వేషన్లతో గెలవాలనుకునే నీచ రాజకీయాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా మిర్యాలగూడ మున్సిపాలిటీలో ప్రజలు అధికార పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

## ప్రజావాణి అర్జీలు వెంటనే పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల (రెవెన్యూ) అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 29 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను నిరక్ష్యం చేయకుండా సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.వచ్చిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు 20, పంచాయతీ శాఖకు 3, గ్రామీణాభివృద్ధి శాఖకు 2, అలాగే ఎస్సీ వెల్ఫేర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మున్సిపాలిటీ, లేబర్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున అర్జీలు అందినట్లు తెలిపారు.అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని సమస్యలను తక్షణమే పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు 'కళ్యాణ లక్ష్మి' చెక్కుల పంపిణీ



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మండలంలోని పలువురు అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కొత్తగా వివాహమైన మహిళలకు ఈ చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమం యాదగిరిగుట్ట మండల కార్యాలయ ఆవరణలో నిర్వహించగా, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యంగా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా కళ్యాణ లక్ష్మి పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు.కొత్తగా పెళ్లయిన ప్రతి అర్హత కలిగిన మహిళకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. ఈ పథకం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయనిఆయనపేర్కొన్నారు.లబ్ధిదారులు అర్హత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని, గ్రామస్థాయి అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో, తహసీల్దార్, ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు మొండి చేయి

**భువనగిరి రూరల్ జనవరి 19 ప్రభాతవార్త:**



సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలువురు బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వము కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ప్రకటించిన 42 శాతం బీసీల రిజర్వేషన్ అంశాన్ని పక్కన పెట్టారని,సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు కేవలం 17 శాతమే రిజర్వేషన్లను ప్రకటించి బీసీలను రాజ్యాధికారానికి దూరం చేసే ఆలోచనతో కుట్రపన్నీ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి బీసీల రిజర్వేషన్ల విషయంలో మరోసారి మోసం చేయడం దారుణమని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ ముదిరాజ్, ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్, నియోజకవర్గం అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్, మండల అధ్యక్షులు చిన్న మల్లేష్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు అశోక చారి, రజక సంఘం జిల్లా నాయకులు సిరికొండశివకుమార్, మాజీ కౌన్సిలర్ తాడూరు బిక్షపతి ప్రజాపతి, కొండ శ్రవణ్ కుమార్.. తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తహశీల్దార్



**అడ్డగూడూరు, జనవరి 18 ప్రభాతవార్త:**
వార్త జాతీయ దినపత్రిక ముద్రించిన యాదాద్రి జిల్లా 2026 క్యాలెండరూను సోమవారం స్థానిక రిపోర్టర్ తలపాక మహేష్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శేషగిరిరావు ఆవిష్కరించారు. ఆర్ఐ, ధరణి ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్**

**భువనగిరి రూరల్ జనవరి 19 ప్రభాతవార్త:**



స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్య ్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ అన్నారు.జిల్లా పరిధిలోని మునిసిపాలిటీలకు సంబంధించిన బిజెపి నాయకులతో సోమవారం స్థానిక వివేరా హోటల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్,జిల్లా ఇన్చార్జ్ శ్రీ వర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ పురపాలక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడానికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సంసద్ కేలో ఇండియా టీ షర్టు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, పడాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కాదూరి అచ్చయ్య చంద మహేందర్, సీనియర్ నాయకులు నల్ల నర్సింగ్ రావు , విజయ భాస్కర్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్, రంగారెడ్డి, పంచద్దుల బలరాం, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, దయ్యాల కుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## పోచంపల్లి టై అండ్ డై నూతన అధ్యక్షులుగా కర్నాటి బాలరాజ్ ప్రధాన కార్యదర్శిగా ఈపూరి ముత్యాలు

**భూదాన్ పోచంపల్లి,జనవరి19 ,ప్రభాతవార్త:**
పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం నూతన అధ్యక్షులుగా కర్నాటి బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఈపూరి ముత్యాలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అనంతరం నూతన అధ్యక్షులు కర్నాటి బాలరాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పద్మశాలి కుల బాంధవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.





## నేడు జిల్లాలో పర్యటించనున్న మంత్రి కోమటి వెంకట్‌రెడ్డి

**యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి వెంకట్‌రెడ్డి , ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు సంయుక్తంగా ఆలేరు నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేయనున్నారు. ఈ సందర్భంగా పలు ఆలయ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు , స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీ చేపట్టనున్నారు.పర్యటనలో భాగంగా ఉదయం 9:30 గంటలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అనంతరం 10:30 గంటలకు యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో రెండు నూతన అంగన్వాడీ భవనాలను ప్రారంభించి, కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.ఉదయం 11:30 గంటలకు యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తారు. తదుపరి మధ్యాహ్నం 12:30 గంటలకు ఆలేరు మున్సిపాలిటీలో కూడా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయనున్నారు.పర్యటనలో చివరి కార్యక్రమంగా మధ్యాహ్నం 1:30 గంటలకు మూటకొండూరు మండలం మాటూరు గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంత్రి కోమటి వెంకట్‌రెడ్డి ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## ఐద్వా జాతీయ మహాసభను విజయవంతం చేయాలి



**భువనగిరి రూరల్ జనవరి 19 ప్రభాతవార్త**
:హైదరాబాద్ నగరంలో జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా 25వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభలో మహిళలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో నిర్వహించిన ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా ఈనెల 25న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మహిళలతో కలిసి " పోస్టర్ " ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ బిజెపి పాలనలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక మాధ్యమాలే కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో విఫలమయ్యాయని ఇప్పటికైనా గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళలకు అనేక చట్టాలు, హక్కులు లభించాయని తెలిపారు. అయినప్పటికీ నేరాలు తగ్గకపోవడం తీవ్రమైన ఆందోళనకర విషయని వ్యాఖ్యానించారు. గృహ హింస చట్టం, ఆస్తి హక్కు చట్టం, మహిళలకు రిజర్వేషన్లు ఇవన్నీ ఐద్వా ఉద్యమాల ఫలితమేనని తెలిపారు. కానీ కేంద్రంలోని బిజెపి నేటికీ 33!! మహిళా రిజర్వేషన్ చట్టం అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం భవిష్యత్ ఉద్యమాల కోసం నిర్వహిస్తున్న జాతీయ మహాసభల సందర్భంగా 25న జరగనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని నాగమణి కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు బొల్లేపల్లి లీల, ఎదునూరి కళ్యాణి, నోముల జ్యోతి, ఆకుల హేమలత, యండి. నజీమా, బొల్లేపల్లి శ్రీలత, నారగోని సంజన, దేవరపల్లి లక్ష్మి ్మ , వంజరి వనజ , కొత్తపల్లి అనిత , గోగు నాగలక్ష్మి ్మ , నారగోని తులసమ్మ , కడమంచి లక్ష్మి ్మ,మానుపాటి సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**భూదాన్ పోచంపల్లి, జనవరి 19, ప్రభాత వార్త:**
మున్సిపల్ కేంద్రంలోని కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.... ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయానికి వస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు.ప్రతి రోజు ఇన్ పేషెంట్ , ఔట్ పేషంట్ ఎంతమంది పేషంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు చెకప్ కు ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకొని గర్భిణీ స్త్రీ తో కలెక్టర్ స్వయంగా ఫోన్ లో మాట్లాడి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి డబ్బును వృథా ఖర్చు చేయరాదన్నారు.



ప్రతి నెల ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీ వాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

**భూదాన్ పోచంపల్లి,జనవరి19,ప్రభాతవార్త:**
తెలంగాణలో పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు, సోమవారం రోజున పోచంపల్లి చేనేత టైం సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు భారత లవ కుమార్ ఆధ్వర్యంలో 48వ వార్షికోత్సవ మహాసభ కార్యక్రమ ఘనంగా నిర్వహించారు, అనంతరం చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా ఆధారపడిన వృత్తి చేనేత, ప్రపంచ స్థాయిలో పోచంపల్లి యొక్క వస్త్రాలను విస్తృతం చేయాలని చేనేత సమస్యలను కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వంగానే పట్టించుకోవడంలేదని పద్మశాలీలు రాజకీయంగా ఎదుగుతే మన సమస్యలు మనమే పరిష్కరించుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలిండియా ఐన్లు బోర్డు మాజీ డైరెక్టర్ కర్నాటి ధనంజయ, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పోచంపల్లి ప్రధమ మండల అధ్యక్షులు బడుగు దానయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి ్మ శ్రీనివాస్, మార్కండేశ్వర స్వామి చైర్మన్ సీత సత్యనారాయణ, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ హౌస్ మాజీ డైరెక్టర్ భారత వాసుదేవ్, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ భారత వాసుదేవ్, టై అండ్ డై గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజ్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, ఏ కే ఎల్ బి మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుండు శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ బోగ భానుమతి విష్ణు, ముస్కూరి నరసింహ, కుడికాల రామ్ నరసింహ, ఈపూరి ముత్యాలు, గంజి బాలరాజు,వనం దశరథ, సీత సుధాకర్, మంగళపల్లి రమేష్, భారత రఘు, వనం శంకర్,సీత భవాని శంకర్, కడవేరు సత్యనారాయణ, కందగట్ల శంకర్, రచ్చ భాస్కర్, సీత కృష్ణ, నామాల శ్రీనివాస్, వేముల నరసింహ, కలవేరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి

తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త.





తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నందుకు కట్టుబడి ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం నాడు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాళ్ల పక్షాన ఉందన్నారు పేదవానికి ఒకటేసారి రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు తుంగతుర్తికి ఎమ్మెల్యే అయిన తర్వాత 30 సంవత్సరాల నుండి రాని కాలేజీ తిరుమలగిరి కి జూనియర్ కాలేజీని తీసుకొచ్చామని చెప్పారు దీంతోపాటు తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామం వద్ద 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేయించామని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా పూర్తి చేసిందని ఆయన చెప్పారు ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఇచ్చామని పేదవానికి రేషన్ కార్డుతో పాటు సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు గతంలో 15 పాలన చేసిన నాయకులు ఏ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు ఈనాడు మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు ఇస్తున్నామని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు వస్తాయని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ చీరలు ప్రతి మహిళ అక్కాచెల్లెళ్లకు నేర్చిన చీరలని ఆయన అన్నారు గత పాలకులు ఇచ్చిన చీరలు కొంగల బెదురుకే ఉపయోగించామని ఆయన గుర్తు చేశారు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని రేపు జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ప్రతి పేదవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉండి ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి రాష్ట్రంలో ఆయన ఉండగా తుంగతుర్తి నియోజకవర్గంలో నేనున్నానని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవరావు రైతు కమిషన్ నెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ మండల తాసిల్దార్ హరిప్రసాద్ సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య మున్సిపల్ కమిషనర్ మున్వర్అలీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సూజి నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమిలాల్ టౌన్ అధ్యక్షులు పేరాల వీరేష్ మూల అశోక్ రెడ్డి బిక్షం రెడ్డి తిరుమల యాదగిరి కందుకూరి లక్ష్మయ్య పత్తేపురం సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జానపహాడ్ లిఫ్ట్ విస్తరణ పనులకు పరిపాలన అనుమతి

**సవరించిన అంచనాలకు ఆమోదం**

**ఐదు ఎత్తిపోతల పథకాలకు 628.78 కోట్ల విడుదలకు ప్రభుత్వం ఆమోదం**

**లక్షా 58 వేల 300 ఎకరాల ఆయకట్టుకు సమృద్ధిగా సాగునీరు నియోజకవర్గ రైతాంగం కల సాకారంమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని పాలకీడు మండలం జానపహాడ్ గ్రామంలోని జానపహాడ్ లో జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకాల విస్తరణ పనులకు పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు అయ్యాయని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.జానపహాడ్ ఎత్తిపోతల పథకం విస్తరణతో పాటు ఆర్9మరమ్మతులకు,ఎన్.ఎస్.ఎల్.బి.సి లైనింగ్ తదితర పనులకు,హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పునరుద్ధరణ పనులకు కుడా అనుమతులు మంజూరు అయ్యాయని ఆయన పేర్కొన్నారు.వీటన్నింటికి నీటిపారుదల శాఖా సవరించిన అంచనాలకు ఆదివారం సాయంత్రం భూపాలపల్లి జిల్లా మేడారంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదించిందని ఆయన తెలిపారు.ఈ మేరకు సోమవారం సాయంత్రం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఐదు ప్రాజెక్టల నిర్మాణానికి గాను గతంలో 447 కోట్లతో ప్రణాళికలు రూపొందించగా కాలక్రమంలో పెరిగిన ఆయకట్టుకు అనుగుణంగా మొత్తం 628.78 కోట్లకు పెరిగిందని ఆయన తెలిపారు.ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే 1,58,300 ఎకరాలకు సమృద్ధిగా సాగు నీరు లభిస్తుందన్నారు.నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది మొదలు సాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించి అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించి రూపొందించిన ప్రాజెక్టులకు పరిపాలనా అనుమతులు లభించడం సంతృప్తినిచ్చిందని ఆయన చెప్పారు.నియోజకవర్గ రైతాంగం కల సాకారం చెయ్యాలి అన్నదే నా పరితపన అని అందుకు తగ్గట్టుగానే పురోగతి సాధించడం ఆనందదాయకంగా ఉందన్నారు.వాస్తవానికి 173 కోట్ల అంచనాతో 5,650 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించబడిన జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకానికి 2022 లో ప్రణాళికలు రూపొందించమని అయితే ఆయకట్టును 10,000 ఎకరాలకు విస్తరించాలన్న ప్రతిపాదనలు ముందుకు రావడంతో రైతాంగం ఆకాంక్షమేరకు 173 కోట్ల అంచనా వ్యయాన్ని 292.98 కోట్లకు పెంచాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. పెరిగిన మొత్తానికి ఆదివారం సాయంత్రం మేడారంలో జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదించిందన్నారు. ముందుగా అనుకున్నట్లుగా జానపహాడ్ బ్రాంచ్ కెనాల్ 19.90 కిలోమీటర్ వద్ద నీటిని ఎత్తిపోతల ద్వారా టెయిల్ ఎండ్ ప్రాంతాల్లో సాగునీటి కొరతతో ఇబ్బంది పడుతున్న జానపహాఫ్,ఆలింగాపురం,బొత్తాలపాలెం,కోమతికుంట,గుండ్లపహాడ్,గుం డెబోయినగూడెం,మిగడంపాడు తండా,చెరువు తండా,రాజిహ్యాపురం గ్రామాలకు చెందిన 5,650 ఎకరాలకు సాగు నీరు అందడంతో పాటు ఆరు చిన్ననీటి పారుదల ట్యాన్క్ లకు ప్రయోజనం కలుగుతుందని ఆయన వివరించారు.అయితే రైతాంగంనుండి వస్తున్న అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని అదనంగా మరో 4,350 ఎకరాలు కలిపి మొత్తం పదివేల ఎకరాలకు ఈ ఎత్తిపోతల పథకం విస్తరించడంతో అంచనాలను సవరించాల్సి వచ్చిందన్నారు.అదనంగా పెరిగిన 4,350 ఎకరాల ఆయకట్టు పరిధిలో యెల్లాపురం,సజ్జాపురం,పాలకీడు,నాగిరెడ్డి గూడెం,హనుమయ్యాగూడెంలతో పాటు గుడుకుంట్లపాలెం లు ఉన్నాయి.వీటితో పాటు మరో 3 చిన్నతరహా నీటిపారుదల ట్యాన్క్ లకు లబ్ది చేకూరనుందని ఆయన తెలిపారు.ఇప్పటికే పంప్ హౌజ్ నిర్మాణంతో పాటు ప్రెషర్ మెయిన్ లేవుట్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని 2026 ఖరీఫ్ నాటికి పూర్తి చేసేందుకు గాను యుద్ధప్రాతిపదికన పనులు సాగుతున్నాయన్నారు.అదే విదంగా జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకంతో పాటె పాలనపరమైన అనుమతులు పొందిన ఎన్.ఎస్.పి ఎడమ ప్రధాన కాలువ పై ప్రతిపాదించిన ఆర్9 ఎత్తిపోతల పథకం ద్వారా ప్రస్తుతం 1500 ఎకరాలు ఉండగా అదనంగా మరో 800 ఎకరాల ఆయకట్టును కలిపి మొత్తం 2300 ఎకరాల సాగునీరు అందించేందుకుగాను అనుమతులు పొందినట్లు తెలిపారు. దీని ద్వారా కోదాడ నియోజకవర్గ పరిధిలోని బరఖాత్ గూడెం,కృష్ణానగర్,ఆకుపాముల లతో పాటు రామాపురం,ఇకేపెట్ తండా గ్రామాల రైతాంగానికి సమృద్ధిగా సాగునీరు లభిస్తుందన్నారు.అదే విదంగా హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గల పరిధిలోని 1,08,000 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించ బడిన ముక్త్యాల బ్రాంచ్ ను పునరుద్ధరించడంతో పాటు ఆధునీకరణ చేసేందుకు గాను 222.22 కోట్లకు ప్రభుత్వం ఆమోదించిందని ఆయన తెలిపారువీటితో పాటు ఎన్.ఎస్.ఎల్.బి సి మెయిన్ కెనాల్ 70.560 నుండి 115.400 కిలోమీటర్ వరకు చేపట్టిన లైనింగ్ తో పాటు ఇతర పునరుద్ధరణ పనులకు 29.02 కోట్లు,హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలో 35,000 ఎకరాలకు ప్రయోజనం చేకూర్చనున్న జానపహాడ్ బ్రాంచ్ కెనాల్ లో మిగిలి పోయిన సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులకు గాను 53.68 కోట్లకు అనుమతులు లభించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## మున్సిపాలిటీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భూదాన్ పోచంపల్లి,జనవరి 19, ప్రభాతవార్త



:మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై పరిశీలించడం జరిగింది,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతు రావు మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోచంపల్లి మున్సిపాలిటీలో ఎన్ని వార్డులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వార్డుల వారీగా ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పరిశీలించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు అన్ని ఉన్నాయా లేవా అని చూసుకోవాలన్నారు. మున్సిపల్ ఎన్నికలకు అధికారులు, సిబ్బంది అందరూ సిద్ధంగా ఉండాలన్నారు . మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనల పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికల విధులను సంబంధిత అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ ఇచ్చారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల మాదిరిగానే మున్సిపాలిటీ ఎన్నికలను కూడా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు,

**ఇందిరమ్మ చీరల పంపిణీ వేగవంతం చేయాలిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశం**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



మహిళల ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వడ్డీ లేని రుణాల పథకం, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.సోమవారం ఆయన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూపట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని,అర్హులైన సభ్యులందరికీ ఇందిరమ్మ చీరలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని అర్హులైన మహిళలను రేషన్ కార్డు ఆధారంగా గుర్తించి పంపిణీ చేపట్టాలని,పంపిణీ కేంద్రాల్లో రద్దీ లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.సమీక్షలో జిల్లాల స్థాయిలో అమలవుతున్న విధానాలు, ఎదురవుతున్న సమస్యలు, బ్యాంకు రుణాల మంజూరు పురోగతిపై చర్చించారు. ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ఎం.హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, మెప్మా అధికారి రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# వడ్డీ రహిత రుణాలు, చీరల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రత్యేక పథకాల ద్వారా సహకారం అందిస్తున్నట్లు. ఈ క్రమంలో వడ్డీ రహిత రుణాలు, చీరల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సోమవారం, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా, బ్యాంకు అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సూచన. సహాయక సంఘాల సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలి. పంపిణీ సమయంలో రద్దీ సమస్యలు రావద్దు.విద్యుత్, అటెండెన్స్ సమస్యలు లేకుండా పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు, అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ చీఫ్ జె మోహన్ నాయక్‌కి ఘన సన్మానం

### తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సోసియేషన్ ములుగు జిల్లా పక్షాన సన్మానం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం టెంపుల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ గా ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ జె.మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణ పనులను సకాలంలో విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా మేడారంలో పనుల ప్రగతి పై ఇ రివ్యూ చేశారు. ఇలాంటి చారిత్రక ఘట్టంలో రహదారులు మరియు భవనాలు శాఖ ఇంజనీర్ లు బృహత్తర బాధ్యతలు నిర్వహించడం అనుకున్న సమయంలో పూర్తి చేయడం ఆర్ అండ్ బి శాఖ కు గర్వకారణం అవుతుందని రాష్ట్ర నలుమూలల నుండి మేడారం విచ్చేసిన ఆర్ అండ్ బి ఇంజనీర్ లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నుండి జిల్లా అధ్యక్షులు ఏం.సంపత్ రావు సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, కిరణ్ కుమార్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రహీం,రాజు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.మేడారం గద్దెల పునర్నిర్మాణం కోసం పని చేసిన ఇంజనీర్స్ రాఘవ రెడ్డి ఎస్ ఈ, సురేష్ బాబు ఈ ఈ, బి శ్యాంసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ములుగు జిల్లా, రాజు పడియా డి ఈ ఈ, ఎ ఈ ఈ లు నాగరాజు, రత్న శేఖర్, రాకేష్ సాయి తేజ అవినాష్ వెంకటేష్ లను ఘనంగా సన్మానించారు. మేడారం జాతర పూర్తయ్యే వరకు ఇలాంటి ఆటంకాలు జరగకుండా అధికారులు అందుబాటులో ఉండి పర్యవేక్షించాలని మోహన్ నాయక్ అధికారులకు సూచించారు

# రామప్పను దర్శించుకున్న సీఎం అధికారిక కార్యక్రమాల వ్యాఖ్యాత

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

ప్రపంచ వారసత్వ కలిగిన పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని సీఎం అధికారిక కార్యక్రమాల వ్యాఖ్యాత దక్షిణమూర్తి కుటుంబ సభ్యులతో సహా సోమవారం దర్శించుకున్నారు. ఆది, సోమవారాల్లో మేడారంలో సీఎం కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన తిరుగు ప్రయాణంలో రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. దేవాలయం పూజారి కోమల్ల హరీష్ శర్మ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారి శేష వస్త్రాలతో దక్షిణామూర్తిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ గిరిబాబు, జిపిఓ సూరయ్య, రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షుడు భేతి సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు

**తుర్కపల్లి, జనవరి 19 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ మరణించడంతో ఆయన కుటుంబానికి పూర్వ విద్యార్థులు 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింగం సత్తయ్య ,వీర అశోక్ ఆకుల శ్రీనివాస్ ,నారా లక్ష్మీనారాయణ, వీర రామచంద్రం ,పలుగుల రామచంద్రం, పలుగుల శ్రీనివాస్, పలుగుల గోపాల్, పెండెం శ్రీనివాస్ పూసల మల్లేశం అర్చన పెళ్లి సుజాత, ఎం ప్రమీల, పలుగుల నాగేష్, దాస్య నాయక్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ , పెండెం బాల నరసయ్య పెండెం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన నాయకులు

**తుర్కపల్లి ,జనవరి 19 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన నాయకులు సోమవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న సమక్షంలో టిఆర్పి పార్టీలో చేరారు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ గోనె కృష్ణ, గోధుమ కుంట మురళి సింగం సురేందర్ తూటి సంజీవ శ్యామల వెంకటేశం ఉన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సూరగాని హరి శంకర్ గౌడ్ ,నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మిరి శెట్టి నరసింహులు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, అడ్వకేట్ గంధం నాగరాజు, పాల్గొన్నారు

# గిరిజనుల కోసం క్యాబినెట్ ఏమీ నిర్ణయాలు తీసుకుంది

### గోండ్వాన దండాకారణ్య పార్టీ నాయకులు గుండు శరత్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం పర్యటనలో భాగంగా మేడారం వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆదివాసీ సమస్యల పై ఆదివాసి సంఘాల ప్రతినిధులకు సమయం ఇవ్వక పోవడం దురదృష్టకరమని గోండ్వాన దండాకారణ్య పార్టీ నాయకులు గుండు శరత్ పత్రికా ప్రకటనలో అన్నారు.గిరిజనుల కోసం క్యాబినెట్ ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నదో చెప్పాలని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి పర్యటన ఎవరికి ఉపయోగంగా లేదన్నారు. మేడారంలో ఆదివారం,సోమవారం ముఖ్యమంత్రి పర్యటన, క్యాబినెట్ మీటింగ్ వల్ల గిరిజనులకు ఒరిగింది ఏమిలేదని గోండ్వాన దండాకారణ్య పార్టీ నాయకులు గుండు శరత్ అన్నారు.సోమవారం మేడారం సమ్మక పగిద్ద రాజు, సారలమ్మ ,గోవిందరాజు లను దర్శించుకున్న గుండు శరత్ మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి వ్యక్తి గత పర్యటనగా కార్యక్రమం జరిగింది తప్ప ఆదివాసీ సంఘాలతో కనీసం మాట్లాడితే బాగుంనేది అన్నారు. మంత్రి సీతక్క దీనికి బాధ్యత వహించాలన్నారు. క్యాబినెట్ హైదరాబాద్ లో జరిగిన, మేడారం లో జరిగిన ఒకేటే అని దానివల్ల గిరిజనులకు ప్రయోజనం లేదన్నారు. ఈసమావేశం లో జీడీపి నాయకులు వజ్జా జ్యోతి బసు, జి. వినోద్, పాయం అఖిల్, ఎనిక శివ పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే హామీతో దీక్ష విరమణ

**ఆలేరు, జనవరి 19 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ వద్దు, బహదూర్‌పేట గ్రామపంచాయతీ ముద్దు" అంటూ బహదూర్‌పేట గ్రామ ప్రజలు చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలు సోమవారం నాటికి నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య బహదూర్‌పేటను ఆలేరు మున్సిపాలిటీ నుంచి తొలగించి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తామని అఖిలపక్ష నాయకులకు ఫోన్ ద్వారా హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో గ్రామ ప్రజలు తమ దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో దొంతుల సరేష్, ఖమ్మంపల్లి నరేశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు వట్టిపల్లి మొగలి మల్లయ్య, కుండే సంపత్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు బీదని కొమ్మురయ్య, పల్లె మహేష్, దొంతుల ఎల్లేష్, వట్టిపల్లి లక్ష్మణ్, రాములు, వస్పరి బాలయ్య, ముదపాక విజయ్, ధ్యాప ఎలందర్, రాజు, కర్రే సత్తయ్య, ఉతా పవన్, దొంతుల రాములు, చిన్నం వెంకటేష్, జెట్టా బాలనరయ్య, మహేష్, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి పరామర్శ

**రాజాపేట జనవరి 19 ప్రభాతవార్త**



రాజాపేట మండల బిఆరెస్ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ రజని దంపతులకు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగగా సోమవారం మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, రఘునాథపురం సర్పంచి పల్లె సంతోష్ గౌడ్, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుంటి కృష్ణ, గుర్రం నర్సింహులు, చెరుకు కనకయ్య, మిట్ట కార్తీక్ గౌడ్, కిషన్, బాబు, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, రాజు, వరుణ్ రమేష్, కటకం వెంకటేశం ఉన్నారు.

# చిన్ననాటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించిన ఆర్టిఐ కమిషనర్

**తుర్కపల్లి ,జనవరి 19 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పరామర్శించారు సోమవారం ఆయన దిశదినకర్మ సరిపడ సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తనతో కలిసిమెలిసి తిరిగిన చిన్ననాటి స్నేహితుడు అకాల మరణం చాలా బాధాకరమని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ ,కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోట సురేష్ సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, బో రెడ్డి మహిపాల్ రెడ్డి,పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్, పెండెం శ్రీనివాస్ ,అడ్వకేట్ ఐలయ్య, పెండెం పాండు పాల్గొన్నారు

## రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడి కి ఘన సన్మానం

**బొమ్మలరామారం జనవరి 19 ప్రభాతవార్తెలంగాణ**

రెవెన్యూ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మలరామారం ఆర్ ఐ కొండం వెంకట్ రెడ్డిని సోమవారం బొమ్మలరామారం మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బోనగిరి యాదాద్రి జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల రెవెన్యూ ఉద్యోగస్తులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు రెవెన్యూ ఉద్యోగులకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుందని తనను రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నియమించారని తెలిసిన వెంటనే బొమ్మలరామవరం మండల రేషన్ డీలర్లు వచ్చి తనకు సన్మానం చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అందరి ఆకాంక్ష మేరకు అందరి సమన్వయంతో ప్రజలకు రెవిన్యూ పరంగా సేవలు చేయడమే తన దృక్పదమని ప్రజలకు నిస్వార్థప్రవైన. సేవలు



అందించినప్పుడు పదవులు వాటంతల అవే వస్తాయని ఆయన అన్నారు ఈ సందర్భంగా డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్వి వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ బొమ్మలరామారం ఆర్ఐగా పనిచేస్తున్న వెంకట్ రెడ్డికి మరిన్ని ఉన్నత పదవులు రావాలని వారు ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల శాఖ అధ్యక్షులు ధీరావత్ దశరథ నాయక్ కార్యవర్గ సభ్యులు తాడెం ఆంజనేయులు బేతాళ శ్రీనివాసులు డోకురి జంగయ్య శివకుమార్ ఠాను నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్

**భూదాన్ పోచంపల్లి,జనవరి 19, ప్రభాత వార్త:**



మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల సమయంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది, 12 వ వార్డు బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ దేవరాయ కుమార్ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది, ఈ కార్యక్రమంలో కొట్టం కరుణాకర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మద్ది మధు రెడ్డి, బిజిలి కుమార్, గంజి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**సూర్యాపేట టౌన్, జనవరి 19, ప్రభాతవార్త:**

రెడ్డిలంతా ఐక్యంగా ఉండి రాజకీయాలకతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని వ్యవసాయ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, లు అన్నారు. సోమవారం స్థానిక సీతారామ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంతో పాటు క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం రెడ్డిలదని అందుకే మనమంటే సమాజానికి ఈర్ష్య అన్నారు. మనలో అనేక మంది డాక్టర్లు, లాయర్లు ఉన్నారని వారంతా ప్రతి రోజు ఓ గంట పాటు మన వర్గానికి ఉచిత సేవలు అందించాల్సింది విజ్ఞప్తి చేశారు. రెడ్డిలంటే పౌరుషమని, నాయకత్వం, త్యాగగుణమని లీడర్ షిప్ అనేది రెడ్డిలు తయారు చేసుకుందే తప్ప ఎవరో ఇస్తే వచ్చింది కాదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ భవన్ ఏర్పాటుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని అందుకు కావాల్సిన మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేద విద్యార్థుల చదువు కోసం విద్యానిధికి రూ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం రెడ్డి సంక్షేమ




సంఘం అధ్యక్షులు కొండపల్లి వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారిగా మద్ది సైదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా తుమ్మ రాంచంద్రారెడ్డి, కొండేటి విజయ్ పాల్ రె డ్డి, కాసర్ల చంద్రారెడ్డి, దండ అరవింద్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా గంగ లింగారెడ్డి, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శ్రీదర్రెడ్డి, చిలుముల సైదిరెడ్డి, కోఆర్డినేటర్లుగా దండ వెంకటరెడ్డి, కొణతం వెంకట్రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వెన్న వెంకట్రెడ్డి, గుత్త సోమిరెడ్డి, గవ్వ కేశవరెడ్డి, మంగళంపల్లి వీరారెడ్డి, వెన్న లింగారెడ్డి, పగడాల ఉపేందర్రెడ్డి, గుత్తికొండ రమేష్ రెడ్డి, సామ వెంకటరెడ్డి, ముదిరెడ్డి వెంకటరెడ్డి, చింతరెడ్డి పాపిరెడ్డి, ఏలేటి ప్రవీణ్ రెడ్డి, సూరం అనిల్రెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్రెడ్డి, గోదాల రంగారెడ్డి, నూకల సుదర్శన్రెడ్డి, వెంకటరెడ్డి, ఇరిగి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**మాడుగులపల్లి, జనవరి 19ప్రభాత వార్త**

మండలంల వ్యాప్తంగా,33కేవీ లైన్ వర్క్ చేపట్ట నున్నందన మాడుగులపల్లి 33/11 కే వి సబ్ స్టేషన్ పరిది గ్రామాలకు మాడుగులపల్లి టౌన్ ఫీడెర్, ఇందుగుల ఫీడర్,కుక్కడం ఫీడర్ల కు,33/11కేవీ సీత్యతండ సబ్ స్టేషన్ , 33/11కేవీ తడకమల్ల సబ్ స్టేషన్ ,33/11కేవీ మొల్కపట్నం సబ్ స్టేషన్, 33/11కేవీ లక్షీ ్మదేవిగూడెం సబ్ స్టేషన్, 33/11కేవీ పాములపాడు సబ్ స్టేషన్ల పరిదిలోని, గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 2 గంటల వరకూ విద్యుత్ అంతరాయం కలగనుందని ఏ ఈ మణిదీప్ పత్రికా ప్రకటనలో తెలిపారు. గృహ,వాణిజ్య,వ్యవసాయ, పారిశ్రామిక వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి, సహకరించగలరని తెలిపారు.

## గోపాల మిత్రుల జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆల్దాసులింగయ్య

**జాజిరెడ్డిగూడెం, జనవరి 19 (ప్రభాతవార్త)**



:మండల పరిధిలోని లోయపల్లి గ్రామానికి చెందిన ఆల్దాసు లింగయ్య గౌడ్ గోపాల మిత్రుల జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా మెరుగు రామయ్య, కోశాధికారిగా గుణగంటి ఉపేంద్ర, ఉపాధ్యక్షులుగా గొల్లపూడి శ్రీనివాస్, కర్నాటి వీరారెడ్డి, సహాయ కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, సైదులు ఎన్నికయ్యారు. అలాగే గౌరవ సలహాదారులుగా నాంచారయ్య, పాండు, జిల్లా కమిటీ సభ్యులుగా రామకృష్ణ, మాతంగి సైదులు, బాలలింగయ్యలు ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులను సంఘ సభ్యులు అభినందిస్తూ, గోపాల మిత్రుల సంక్షేమానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.

## పిల్లలకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందించడం అభినందనీయం

**సూర్యాపేట టౌన్, జనవరి 19, ప్రభాతవార్త**

:పిల్లల అవసరం తెలుసుకొని యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందించడం అభినందనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 10 వ వార్డు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, సోమమ్మ మనవడు విశ్రుద్ రాదే నందన్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో ఎందరో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవాళ్లు ఈరోజు అమెరికా, లండన్, కెనడాలో స్థిరపడిన వాళ్లు ఉన్నారని అలాంటివాళ్లు ఈ విధంగా ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని తెలిపారు. అనంతరం పాఠశాలకు కావలసిన ఆట వస్తువులను, పిల్లలు చదువుకోవడానికి చాట్స్ పందిరి మల్లేశు



అందిస్తాను అని అనడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, పంతంగి దశరథ, చింత వెంకన్న, కనుకు వెంకన్న, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఆదిమల్ల కృష్ణ, బాలయ్య, నరేష్, కృష్ణ, ఉపేందర్ రెడ్డి, ఉప్పమ్మ, ధనమ్మ, తిరుపమా, సుహాసిని, శివాని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనం పరిశీలన

**మోతె జనవరి 20(ప్రభాతవార్త) ..**



. మండల పరిధిలోని మామిల్లగూడెం గ్రామంలోని అంగన్వాడి భవనం శిథిలావస్థకు చేరుకుందనీ గ్రామస్తులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా సోమవారం ఐసిడిఎస్ అధికారిని లక్షి ్మ అంగన్వాడీ భవనాన్ని గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. భవనం పైన పెచ్చులుడుతున్నాయని, గోడలు నెర్రలతో ఉన్నాయని గుర్తించామని ఆమె తెలిపారు, పరిశీలించిన నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె. నాగమణి, కార్యదర్శి దేవేందర్, యల్లారెడ్డి ,కళింగ రెడ్డి, మురళి,వార్డు మెంబర్లు తదితరులు ఉన్నారు.

## కియో రాష్ట్ర ఏ గ్రేడ్ జడ్జిలుగా సూర్యాపేట కరాటే మాస్టర్లు

### 200 మంది కరాటే మాస్టర్ లతో పోటీపడి గెలిచిన కరాటే మాస్టర్లు

**సూర్యాపేట టౌన్, జనవరి 19, ప్రభాతవార్త:**

కరాటే ఇండియా ఆర్గనైజేషన్ రాష్ట్ర ఏ గ్రేడ్ జడ్జిలుగా సూర్యాపేట పట్టణానికి చెందిన సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డూ అకాడమీ సీనియర్కరాటే మాస్టర్ జె.వి.రమణ(చిన్న), ఆర్.సంతోష్లు అర్హత సాధించారు. ఈ నెల 18 తేదీన హైద్రాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కియో, రెఫ్రీ, జడ్జి పరీక్షల్లో 200మంది కరాటే మాస్టర్లు పాల్గొనగా పట్టణానికి చెందిన కరాటే మాస్టర్లు జె.వి.రమణ, సంతోష్లు అర్హత సాధించారు. ఈ మేరకు కియో రాష్ట్ర సెక్రటరీ మళయాల రామస్వామి, కోశాధికారి మల్లికార్జున్, సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డూ అకాడమీ పౌండర్ జె. శ్రీనివాస్ చేతుల మీదుగా అర్హత పత్రాలను అందుకున్నారు. జడ్జి పరీక్షలో అర్హత సాధించిన సదరు కరాటే మాస్టర్లను కియో రాష్ట్ర అధ్యక్షులు, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార గౌడ్, సీని హీరో సుమన్ సూర్యాపేట పట్టణవాసులు కరాటే అభిమానులు అభినందించారు.

